

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
శుక్రవారం 13 ఫిబ్రవరి 2026
పేజీలు 8

# తీరనున్న ముంపు సమస్య

- రోంపేరు వరద కాలువ పునరుద్ధరణకు శ్రీకారం
- రైట్ ఆర్మ్ డ్రెయిన్ డ్రెడ్జింగ్‌కు రూ.26.50 కోట్లు
- 75 వేల ఎకరాలకు తొలగనున్న వరద ముప్పు
- ఎమ్మెల్యే ఏలూరి కృషితో ప్రభుత్వం ఆమోదం



పర్చూరు, మేజర్‌న్యూస్: కృష్ణా డెల్టా పరిధిలోని రోంపేరు వరద కాలువ పునరుద్ధరణ కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలించింది. బాపట్ల జిల్లాలో రోంపేరు వరద కాలువ పునరుద్ధరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రొంపేరు రైట్ ఆర్మ్ డ్రెయిన్‌ను కిలోమీటరు 30.450 నుంచి 37.600 వరకు సుమారు 6.500 కిలోమీటర్ల మేర డ్రెడ్జింగ్ చేయడానికి రూ.26.50 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. జలవనరుల శాఖ (ప్రాజెక్ట్స్II) జారీ చేసిన జీఓ ఆర్‌టీ నెం.59 ద్వారా ఈ ఆమోదం లభించింది. ప్రభుత్వ అనుమతితో పర్చూరు, బాపట్ల, చీరాల మూడు నియోజకవర్గాల పరిధిలో 75 వేల ఎకరాలకు ముంపు సమస్య తీరనుంది. దీర్ఘకాలంగా సిల్ట్ పేరుకుపోవడంతో డ్రెయిన్‌లో నీటి ప్రవాహం మందగించి వరద ముప్పు పెరిగింది. ఫలితంగా పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిపాదిత డ్రెడ్జింగ్ పనులు పూర్తయితే నీటి ప్రవాహ సామర్థ్యం గణనీయంగా పెరిగి వరద ఉధృతి తగ్గనుంది. సుమారు 75 వేల ఎకరాలకు ముంపు ముప్పు తగ్గి,

మిగతా 6లో

జనసేనలో చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీ స్వరమే వినిపిస్తున్నాడా...? టీటీడీ లడ్డూ వ్యవహారంపై ఎమ్మెల్యేలు.. పార్టీ నాయకులు స్పందించాలి. మాట్లాడాలి అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చెబుతుంటే బాలినేని మాత్రం వేంకటేశ్వర స్వామి.. సీబీఐ చూసుకుంటుంది.. చైర్మెన్ మాత్రం కల్తీ జరిగిందని అంటున్నాడు.. కానీ నాకు సంబంధం లేదంటున్నాడంటూనే.. ఈ విషయాన్ని మీడియా కూడా వదిలేయండి అంటూ బాలినేని శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు దేనికి సంకేతం..? ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు జనసేన, టీడీపీ పార్టీలు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంటే కూటమి పార్టీలో ఉన్న బాలినేని మాత్రం ఈ విషయాన్ని తెలిగ్గా తీసుకోవడం రాజకీయ దుమారాన్ని రేపుతోంది. జనసేనలోనూ ఆశించిన స్థానం దక్కకపోవడం, ఎమ్మెల్సీ లేదా జిల్లా పార్టీ అధ్యక్ష పదవులపై స్పష్టత లేకపోవడం, అంతర్గత అసంతృప్తి వంటి పరిణామాల మధ్య ఆయన మళ్లీ పాత గూటికే చేరుతారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారా..! జనసేనలోనూ అనూహ్య పరిస్థితులు ఎదురవుతుండటంతో బాలినేని తన భవిష్యత్ నిర్ణయాన్ని మార్చుకొని పైవిధంగా మాట్లాడారా అనేది ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

# బాలినేని వ్యాఖ్యలపై దుమారం

- బాలినేని మాటల వెనుక రాజకీయ సందేశం ఏమిటీ
- కూటమిలో కలకలం రేపిన బాలినేని వ్యాఖ్యలు
- పవన్‌కళ్యాణ్ స్పందించమని పిలుపునిస్తే మాట్లాడిన తీరు హాట్ టాపిక్
- టీటీడీ అంశాన్ని తేలిగ్గా తీసుకున్న మాజీ మంత్రి
- టీటీడీ లడ్డూ వివాదంపై మృధువైన ధోరణి
- కూటమి ధోరణికి భిన్నంగా స్పందనపై అనుమానాల వెల్లువ
- జనసేనలో అసంతృప్తే ఆ మాటలకు కారణమా..
- బాలినేని మాటలతో పెరుగుతున్న అనుమానాలు
- పాత గూటికే చేరుతారని జరుగుతున్న ప్రచారం
- జనసేనలోనూ బాలినేనికి ఊహించని పరిస్థితులు
- ఎమ్మెల్సీ, జిల్లా పదవులపై స్పష్టత లేకపోవడమే కారణమా!



సూర్యప్రతినిధి, ఒంగోలు

మాజీ మంత్రి, ప్రస్తుతం జనసేనలో ఉన్న బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. గురువారం ఒంగోలు వచ్చిన ఆయన టీడీడీ లడ్డూ కల్తీ విషయంపై మాట్లాడిన తీరు దుమారాన్ని రేపుతోంది. టీటీడీ లడ్డూ వ్యవహారంపై ఎమ్యెల్యేలు.. పార్టీ నాయకులు స్పందించాలి.. మాట్లాడాలని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చెబుతుంటే బాలినేని మాత్రం వేంకటేశ్వరస్వామి.. సీబీఐ చూసుకుంటుంది.. చైర్మెన్ మాత్రం కల్తీ జరిగిందంటున్నాడు.. కానీ నాకు సంబంధం లేదంటున్నాడంటూనే.. ఈ విషయాన్ని మీడియా కూడా వదిలేయండంటూ బాలినేని వ్యాఖ్యలు దేనికి సంకేతం..? ఒక వైపు ప్రభుత్వం, మరో వైపు జనసేన, టీడీపీ పార్టీలు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకుంటే కూటమి పార్టీలో ఉన్న బాలినేని మాత్రం ఈ విషయాన్ని తేలిగ్గా తీసుకోవడం రాజకీయ దుమారాన్ని రేపుతోంది. జనసేనలోనూ ఆశించిన స్థానం దక్కకపోవడం, ఎమ్మెల్సీ లేదా జిల్లా పార్టీ అధ్యక్ష పదవులపై స్పష్టత లేకపోవడం, అంతర్గత అసంతృప్తి వంటి పరిణామాల మధ్య ఆయన మళ్లీ పాత గూటికే చేరుతారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారా..! జనసేనలోనూ అనూహ్య పరిస్థితులు ఎదురవుతుండటంతో బాలినేని తన భవిష్యత్ నిర్ణయాన్ని మార్చుకొని పైవిధంగా మాట్లాడారా అనేది ఇప్పుడు జిల్లా రాజకీయాల్లో ఈ వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆయనకు బంధువుగా (బావ) ఉండటం నేపథ్యంలోనే ఈ వ్యాఖ్యలు వచ్చాయా? అన్న సందేహాలు

మిగతా 6లో





# తీరంలో యోగాసనాల సందడి

- పాకల బీచ్‌లో మొదలైన ఫెస్టివల్ సందడి
- విద్యార్థులతో కలిసి యోగాసనాలు వేసిన దామచర్ల సత్య, నూకసాని, షేక్ రియాజ్, అధికారులు

శింగరాయకొండ, మేజర్‌న్యూస్: పాకల బీచ్‌లో సందడి మొదలైంది. ఈనెల 14, 15వ తేదీల్లో నిర్వహించే బీచ్ ఫెస్టివల్‌లో భాగంగా గురువారం ఇక్కడ యోగాసనాల కార్యక్రమం జరిగింది. స్టేప్, ఆయుష్ విభాగాల ఆధ్వర్యంలో జరిగిన ఈ యోగాసనాలలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యానారాయణ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాల కార్పొరేషన్ చైర్మన్ పి.విజయ్ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, జాయింట్ కలెక్టర్ కల్పనాకుమారి, డిఆర్ఓ బి.చినఓబులేసు పాల్గొన్నారు. దాదాపు 400 మంది విద్యార్థులు, స్థానికులు

మిగతా 6లో

# పాలక 'బీచ్ ఫెస్టివల్'కు సర్వం సిద్ధం

- 14, 15వ తేదీల్లో సముద్ర తీరంలో ఫెస్టివల్ నిర్వహణ
- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
- మీడియా సమావేశంలో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పిలుపు
- పరిశీలించిన కలెక్టర్ రాజాబాబు, జేసి కల్పనాకుమారి



ఒంగోలు, శింగరాయకొండ, మేజర్‌న్యూస్ : పాలక 'బీచ్ ఫెస్టివల్'కు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలియజేశారు. గురువారం ప్రకాశం భవనంలో ఏర్పాటు చేసినట్లు మీడియా సమావేశంలో బీచ్ ఫెస్టివల్‌కు సంబంధించిన పూర్తి జేసి కల్పనా కుమారితో కలిసి వివరాలను తెలియపరిచారు. జిల్లాలో ఈనెల 14, 15 తేదీల్లో

మిగతా 6లో



8 లో...

# ఒంగోలులో ఉద్యోగులు, కార్మికుల భారీ ప్రదర్శన



## పంచాయతీ, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాన్ని సందర్శించిన డిప్యూటీ ఎంపీడీవో

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఆదిపూడి గ్రామం లోని పంచాయతీ కార్యాలయం నందు గల స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాన్ని డిప్యూటీ ఎంపీడీవో స్వర్ణ గ్రామ అధికారి జ్యోత్న్స సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది హాజరు తీరును పరిశీలించారు. అనంతరం గ్రామంలో జరుగుతున్న యూనిఫైడ్ సర్వే తీరును పరిశీలిం చారు. అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచా యితీ కార్యదర్శి ఎల్ కె కృష్ణ సచివాలయ సిబ్బంది గవిని అశోక్ పాల్గొన్నారు.



## లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: మల్యాద్రి

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: కార్మికులను బానిసలు గా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని రాష్ట్ర సిఐటియు నాయకులు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర కార్యదర్శి అంద్ర మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు,లేబర్ కోడ్స్ రద్దు చేయాలని గురువారం వేమూరు లో సి.ఐ టీ యు అధ్వర్యంలో జరిగిన సార్వత్రిక సమ్మె సందర్భంగా జరిగిన సభలో మాల్యాద్రి మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించు కున్న 29 చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులు కు మేలు చేస్తాయని మోసం పూరిత ప్రకటన లు చేస్తుందని విమర్శించారు. రైల్వే గేట్ సెంటర్ నుండి వేణు గోపాల స్వామి గుడి సెంటర్ వరకు పెద్ద నిరసన ప్రదర్శననిర్వహించారు. కార్యక్రమంలో ఆషా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి. ధనలక్ష్మి,అంగన్వాడీప్రాజెక్ట్ అధ్యక్ష, కార్య దర్శులు పి.బసవమ్మ, సుజాత,పద్మావతి,సావిత్రి,పద్మ దేవకుమారి,కిరణ్ పాల్గొన్నారు.



## చీరాలలో రోడ్డు, డ్రైన్ అభివృద్ధి పనులకు శ్రీకారం

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశాల మేరకు చీరాల మున్సిపాలిటీ 19వ వార్డులో రూ.17 లక్షల వ్యయంతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది. అనంతరం 26, 27, 31, 32వ వార్డుల్లో జరుగుతున్న రోడ్డు మరియు డ్రైన్ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో 19వ వార్డు నాయకులు పాకల సత్యనారాయణ, మద్రి రాంబాబు, గుమ్మా కోటేశ్వరరావు, కొన్నలబోయిన లక్ష్మణ, 26వ వార్డు కౌన్సిలర్ ఉప్పుటూరి శోభన విజయ్ భాస్కర్ రెడ్డి, 27వ వార్డు నాయకుడు పండ్లూరి శరత్ పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ డీఈఈ రఘురామ్, ఏఈ రవికుమార్, స్థానిక వార్డు నాయకులు, మున్సిపల్ కాంట్రాక్టర్ మరియు వార్డు ప్రజలు హాజరయ్యారు.అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని చైర్మన్ సూచించారు.

## నిరుద్యోగ మహిళలకు ఉచిత కంప్యూటర్ కోర్సు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎండ్లూరు డొంక వద్ద గల జిల్లా మహిళ ప్రాంగణంలో నిరుద్యోగ మహిళలకు ఉచితంగా కంప్యూటర్ కోర్సు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు మహిళ ప్రాంగణం జిల్లా మేనేజర్ కె.మాధవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 15 నుంచి 45 ఏళ్ల లోపు గల నిరుద్యోగ మహిళలు ఈ ఉచిత శిక్షణను సద్వినియోగం పరుచుకోవలసినదిగా ఆమె కోరారు. సమాచారం కొరకు 9963005209 నెంబర్‌ను సంప్రదించాలని మేనేజర్ మాధవి పేర్కొన్నారు.

# బాలబాలికల లెజిమ్స్ బృందానికి లెజిమ్స్ బహుకరణ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న బాల బాలికల లెజిమ్స్ బృందానికి పాఠశాల పూర్వ విద్యార్థి షేక్ ఆయూబ్ 12 లెజిమ్స్ పరికరాలను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.శ్యామ్ ప్రసన్న అంజలి, వ్యాయామ ఉపాధ్యాయులు పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్ దాతకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా లెజిమ్స్ సాధనను క్రమబద్ధంగా వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వ్యాయామోపాధ్యాయులు పి.రామా నాయక్ మాట్లాడుతూ అవసరాన్ని



గుర్తించి వెంటనే లెజిమ్స్ అందించిన షేక్.ఆయూబ్ దాతృత్వాన్ని ప్రశంసించారు. హెచ్ఎం ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్.ఎం పి. శ్యామ్ ప్రసన్న అంజలి, ఫిజికల్ డైరెక్టర్లు పి.రామా నాయక్, హెచ్.రామా నాయక్, సీనియర్స్ ఉపాధ్యాయులు జి.విజయ మాణిక్యం, వి.నాగమూర్తి, ఎస్. అనసూయ దేవి, స్టాఫ్ సెక్రటరీ షేక్. రహమత్, టి. వెంకట శివ, షేక్ .అబ్దుల్ సలాం, డి. పోలయ్య, కె.కిరణ్ కుమార్, కె.మీటే నాయక్, కె. శిరీష రాణి, షేక్. మహబూబ్ బీ, ఎం.కె. మహాదేవి, కె. ఆవులయ్య, కె. ప్రసాద్ (ఆర్ట్), ఎం. అనిత (వర్క్ ఎడ్యుకేషన్), సయ్యద్ నాయిబ్ రసూల్ (ఐ.టి), టి.నరేష్ (అగ్రికల్చర్), యం.కార్తీక్ (ఎలక్ట్రానిక్), ఉపాధ్యా యేతర సిబ్బంది బి.సి.హెచ్. శ్రీరామ్, రామ సుబ్బారెడ్డి, డి.మధు, టి.సౌమ్య, జెడ్. సౌజన్య, ఎస్.ఎం.సి చైర్మన్ షేక్.ఖాదర్ వలి తదితరులు పాల్గొని దాత షేక్ ఆయూబ్‌ని ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలను సందర్శించిన రిజిస్ట్రార్

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలం ఓలోని కదిరిబాబురావు వ్యవసాయ కళాశాలను ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ యం.వి.రమణ,అధికారులు డాక్టర్ జాన్సన్, డాక్టర్ ఎన్.వి.రమణ ,డాక్టర్ మునిరత్నం గురువారం సందర్శించారు.ఈసందర్భంగా వ్యవసాయ కళాశాలలోని తరగతి గదులు, ల్యాబ్స్, క్రీడాప్రాంగణం, లైబ్రరీ, హాస్టల్స్, ప్లాంటేషన్, వ్యవసాయ విద్యకు సంబంధించిన విద్యార్థులకు అందిస్తున్న ఇతర వసతులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి వ్యవసాయ కళాశాల కార్పోరేట్ కళాశాల కంటే మెరుగైన వసతులు యాజమాన్యం కల్పించినట్లు అధునాతన టెక్నాలజీ, కంప్యూటర్లు, ఆహ్లాదకరమైన వాతావరణం ప్లాంటేషన్ అద్భుతంగా ఉన్నట్లు



కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు కల్పించిన వసతులు ఉపయోగించి కళాశాలను మరింత అభివృద్ధి చేయాలని తెలిపి వ్యవసాయ కళాశాల వసతులపై సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులను సెక్రెటరీడకరస్పాండెంట్ కదిరి పార్థసారథి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ పి.వీరన్నగౌడ్, అధ్యాపకులు, విద్యాసంస్థల సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలి

పర్చూరు, మేజర్‌న్యూస్: లేబర్ కోడ్స్ రద్దు చేయాలంటూ సి ఐ టి యు ప్రజా సంఘం నాయకులు ఆధ్వర్యంలో. గురువారం దేశవ్యాప్త సమ్మె కార్యక్రమంలో పాల్గొన్నారు తొలుత స్థానిక బస్టాండ్ వద్ద నుండి బొమ్మల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు అనం తరం. జిల్లా కౌవులు రైతు సంఘం ఉపాధ్యక్షుడు గంగయ్య మాట్లాడుతూ లెబర్ కోడ్ లు వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపో తారని. ట్రంప్ తో మోడీ. దేశానికి నష్టదాయ కమైన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారని ఈ ఒప్పందం ద్వారా. పత్తి, మొక్కజొన్న, పండి చే రైతులు రాబోయే ఐదు సంవత్సరాలలో 45 లక్షల కోట్ల రూపాయలు నష్టపోతారని. 26 రూపాయలకే లీటర్ పాలు



దిగుమతి అయితే పాడి రైతులు పరిస్థితి ఏమిటి అని. ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకట్రావు, చినదాసు, డేవిడ్, అంగన్వాడీ నాయకులు అనిత, జ్యోతి, యూనియన్ నాయకులు రాజకుమారి, రాధా, సుజాత, ఆశ అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 16 లక్షలతో ఆయుర్వేద హాస్పటల్ అభివృద్ధి పనులు

యద్దనపూడి, మేజర్‌న్యూస్: పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సహకారంతో యద్దనపూడి మండలంలోని అనంతవరం గ్రామంలో 16 లక్షలతో ఆయుర్వేద హాస్పటల్ అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. టిడిపి నాయకులు గుదె తారక రామారావు ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. ఆయుర్వేద హాస్పిటల్‌కి జాతీయ ఆయుష్ మిషన్ వార్షిక కార్యచరణ ప్రణాళిక 2025-26 ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన పనులకు ఈ నిధులు మంజూరయ్యాయి. అధునాతన వసతులతో ఫ్లోరింగ్,



టైల్స్, వాష్ రూమ్, కాంపౌండ్ వాల్, గేట్, పైకప్పు, ఎలక్ట్రిషన్, పెయింటింగ్, డ్రైనేజీ పనులు త్వరిత గతిన పూర్తి చేస్తామని నాయకులు రామారావు, కొరటాల వంశీకృష్ణ వివరించారు.

## మహాశివరాత్రికి స్పెషల్ ఆర్టీసీ బస్సులు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 15వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా బాపట్ల జిల్లా నుండి కోటప్పకొండకు వచ్చే భక్తుల సౌకర్యార్థం మొత్తం 65 బస్సులు ఏర్పాటు చేయడమైనదని బాపట్ల జిల్లా డిపిటిఓ సిహెచ్ విమల తెలిపారు. శైవ క్షేత్రమైన గోవాడకు బాపట్ల డిపో నుండి పది బస్సులు రేపల్లె నుండి పది బస్సులు మొత్తం 20 బస్సులు ఏర్పాటు చేయడమైనది అని ఒక ప్రకటనలో తెలిపారు, మరొక శైవ



క్షేత్రమైన అరవపల్లికి రేపల్లె నుండి రెండు బస్సులు భక్తుల కోసం నడపబడుతున్నాయని శైవ క్షేత్రాలకు రాకపోకలు సాగించే మహిళా భక్తులకు ఉచిత ప్రయాణం కల్పించడం అయినది. ఈ ఏడాది కూడా చీరాల నుండి కొండ వరకు 100 బాపట్ల నుండి గోవాడకు 50 రేపల్లె నుండి గోవాడకు 45 రేపల్లె నుండి అరవపల్లి కి పది రూపాయలు చార్జీలు నిర్ణయించడమైనదని డిపిటిఓ సిహెచ్ విమల తెలిపారు.



## సార్వత్రిక సమ్మెకు మద్దతుగా నిరసన

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: అమెరికాతో మన ప్రధాని మోడీ చేసుకున్న వ్యవసాయ ఒప్పందాలతో భవిష్యత్తులో రైతులకు ఇబ్బందులు నష్టాలు తప్పవని బాపట్ల జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు అన్నారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా ఇంకొల్లు మండల కేంద్రంలోని ప్రధాన వీధులలో రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శన అంజయ్య బిల్డింగ్ వద్ద నుంచి బయలుదేరి బస్టాండ్ వరకు సాగింది. ఈ సందర్భంగా అమెరికాకు వ్యతిరేకంగా, మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన కార్యక్రమంలో ఇంకొల్లు మండల రైతు సంఘం అధ్యక్షులు బాచిన కోటేశ్వరరావు, కార్యదర్శి ఎర్రం గోవిందరెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు టి ఏషయ్య, మానం సుబ్బారావు, శ్రీనివాసరావు, మహేష్ గోవిందరాజు, అంజయ్య పలువురు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న కుటుంబ సభ్యులు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కరేడు పంచాయతీ బట్టి సోమయ్య పాలెం గ్రామానికి చెందిన చిన్నంగారి వెంకటేశ్వర్లు ఈనెల 6వ తేదీ సుమారు రా త్రి 9 గంటల సమ యంలో కాశీమేడ్ షిప్పింగ్ హార్బర్(బో ట్ జెట్టి)4వ బ్రిడ్జి,ఎన్-4 షిప్పింగ్ హార్బర్ చెన్నై-13లో సముద్రంలోకి బోట్‌లో వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు బోట్‌లో నుండి సముద్రంలో పడి మృతి చెందాడు.మృతి చెందిన వ్యక్తి కుటుంబం ఆర్థికంగా నిరుపేద కుటుంబం. ఇప్పటి వరకు ఎటువంటి ఆర్థిక సహాయం అందలేదు. మరణించిన వ్యక్తి భార్య వరలక్ష్మి, పిల్లలు ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారు.



## మానవతా స్వచ్ఛంద సంస్థ చేయూత

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలోని కొత్త పసుమర్తిపాలెంలో నివాసం ఉంటున్న రంగారావు పక్షవాతంతో బాధపడుతూ ఇంటి వద్దనే చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పక్షవాతంతో బాధపడుతున్న రంగారావుకు రూ.5 వేలు ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. సంస్థ అధ్యక్షులు పేరం సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనుగుంట శ్రీనివాసరావు, పదవ వార్డ్ కౌన్సిలర్ కొమ్మా లపాటి సుధీర్, కన్వీనర్ సుంకర శ్రీదేవి, జిల్లా అధ్యక్షులు వై ఎలమంద రెడ్డి, ప్రధాన కార్యదర్శి కపురం శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, మహాలక్ష్మి రెడ్డి, సుద్దపల్లి కోటయ్య పాల్గొన్నారు.



## శ్రీ అమరలింగేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించిన సబ్ కలెక్టర్ హిమవంశీ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి సందర్భంగా ముందస్తు చర్యల్లో భాగంగా మండలంలోని మన్నేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ అమరలింగేశ్వర స్వామి ఆలయాన్ని సబ్‌కలెక్టర్ హిమవంశీ గురువారం పరిశీలించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి రంగరాజు ఆలయ ఏర్పాట్ల గురించి సబ్ కలె క్టర్ కు వివరించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ శివ రాత్రికి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ టి.శ్రీనివాసులు, ఎస్సై సుబ్బారావు, సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## ఇద్దరికీ గ్రేడ్-1 వీఆర్వోలుగా పదోన్నతి



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని సచివాలయాలలో పనిచేస్తున్న ఇద్దరు వీఆర్వోలను పదోన్నతిపై గ్రేడ్ వన్ వీఆర్వోలుగా నియమించినట్లు తాసిల్దార్ కే రవిబాబు తెలిపారు సజ్జ పురానికి శామ్యూల్ ఎల్చురు చైతన్యలను గ్రేట్ వన్ వీఆర్వోలుగా నియమించినట్లు తాసిల్దార్ తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు ప్రజా సేవలో నిబద్ధతతో పని చేయాలని ఈ సందర్భంగా తేలప్రోలు రమేష్ వీఆర్వోలకు సూచించారు.

## ఇంటి పన్నును చెల్లించండి గ్రామాభివృద్ధికి సహకరించండి

లింగసముద్రం, మేజర్‌న్యూస్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ఆరోగ్యవంతంగా ఉంటారని, ఎలాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చునని ఎంపీడీవో కట్ట శ్రీనివాసులు చెప్పారు. గురువారం ఉదయం 6 గంటలకు మండలం పెద్దపవని గ్రామములో జరుగుతున్న డోర్ టు డోర్ కలెక్షన్ మరియు వీధులలో ఉన్న గార్బేజ్ ను తొలగిస్తున్న కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు పారిశుద్ధ్యంగా ఉండాలంటే ప్రజల నుండి కూడా సహకారం ఎంతో అవసరమని అధికారులు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు అవగాహన కల్పించుకుని తోడ్పాటున అందిస్తే పారిశుద్ధ్య రహిత గ్రామాలుగా తీర్చిదిద్దవచ్చునన్నారు. ఇంటి పన్ను వసూలు తనిఖీ చేసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పెద్దపవని టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, టిడిపి నాయకులు షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



# శివరాత్రి ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్**



సూర్యప్రతినిధి, బాపట్ల: ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న మహాశివరాత్రి తిరునాళ్లను పురస్కరించుకొని, బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం సోపిరాల లోని రామ కోటేశ్వరస్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామ పంచాయతీలోని బాల కోటేశ్వరస్వామి దేవాలయాలను గురువారం జిల్లా ఎస్పీ సందర్శించారు. రెండు ఆలయ కమిటీల సభ్యులు జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల పరిసర ప్రాంతాలను, క్యూలైన్ల ఏర్పాటును, సాంస్కృతిక కళా ప్రదర్శనలు జరిగే ప్రదేశాలను, విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసే స్థలాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అనంతరం రెండు ఆలయ కమిటీల ప్రతినిధులతో, సంబంధిత శాఖల అధికారులతో స్థానిక శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపంలో ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించి, మహాశివరాత్రి తిరునాళ్లు విజయవంతంగా జరిగేలా అధికారులకు తగిన సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన ఈ దేవాలయాలకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, దేవాదాయ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ , ఆలయ కమిటీలతో సమన్వయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్.డి.ఓ చంద్రశేఖర నాయుడు, డి.ఎస్.పి మోయిన్, ఎస్.బి ఇన్స్‌పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రమణయ్య, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కార్యవర్గ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

## రహదారులపై నీరు చల్లకపోతే చర్యలు : తహసీల్దార్



బల్లికురవ మేజర్‌న్యూస్: మండలం లోని బల్లికురవ నాలుగు రోడ్ల కూడలి,వేమవరం నాలుగు రోడ్ల కూడలి, కొనేదేన, గ్రామాల పరిధిలో రహదారులపై ప్రతిరోజు నీరు చల్లాల్సిందేనని తహసీల్దార్ రవి నాయక్ గ్రానైట్ ఫ్యాక్టరీల నిర్వహకులకు సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని, గ్రానైట్ కర్మాగారాల నుండి వ్యర్థాలను తరలిస్తున్న క్రమంలో రహదారులన్నీ దుమ్ము,ధూళితో నిండిపోయాయన్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రహదారులపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. వేసవి ఆరంభం నుండి ముగింపు వరకు రహదారులపై నీటిని చల్లే బాధ్యతను కర్మాగారాల యాజమాన్యాల తీసుకోవాల్సిందేనన్నారు.అదేవిధంగా మల్లాయపాలెం రహదారి,కొండాయపాలెం రహదారులలో గ్రానైట్ క్వారీల యాజమాన్యాలు నిత్యం నీటిని చల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

**సిఐటియు జిల్లా కార్యదర్శి టి.ఆవులయ్య**



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి పట్టణంలోని పురవీధుల గుండా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేయడం జరిగింది. ర్యాలీలో కార్మిక సంఘాల నాయకులు రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు, టీచర్స్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకం గా తీసుకొచ్చి నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేసేంతవరకు కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్, ఏపీటీఎఫ్ టీచర్ సంఘాల నాయకులు ఎం సత్యనారాయణరెడ్డి, శ్రీనివా సులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉద్యోగులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నా యని ఈ నిర్ణయాలను రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యోగులు, టీచర్స్ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి.నరసింహులు, డి.శ్రీనివాసులు, వివిధ సంఘాల నాయకులు డి.రూతమ్మ, డి.స్వర్ణ, జి.ఆనంద్ రావు, నాగలక్ష్మి, జి.విశ్రాంతమ్మ, ఏ.మునెమ్మ, సాయి లక్ష్మి, నూర్జహాన్, మురళి, ఎం.సరోజ, ఏ.వెంకటేశ్వర్లు, ఎం.పిచ్చిరెడ్డి, ఏ.కుమారి, ఎస్.కె మౌలాబి పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన టిడిపినేత బడేనాయబ్ రసూల్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన షేక్ పాచ్ఛా మియా గౌసియా దంపతుల కుమారుడు షేక్ షమీర్ వివాహం సందర్భంగా గురువారం పామూరు అనిల్ గారెన్స్ నందు జరిగిన నిశ్చితార్థ వేడుకలో మండల టిడిపి నాయకులు, కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్ పాల్గొని షేక్ షమీర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ముందస్తు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బడేనాయబ్ రసూల్, షేక్ బుజ్జి బ్రదర్స్, స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు.



## శివస్వాములకు భక్తులకు అన్నదానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామ రెడ్ల పెద్దలు గ్రామస్తులు గ్రామం మొత్తం కలిసి బోడె నాయక్ తాండ సబ్ స్టేషన్ వద్ద శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు శివ స్వాములకు అన్నదానం ఏర్పాట్లు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనము. రాత్రి అల్పాహారం( భోజనం)ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజులపాటు అన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తుల.శివ భక్తుల సేవకు పెద్ద బొమ్మలాపురం గ్రామస్తులు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు కాలినడకన వచ్చే భక్తులకు అన్నదానంచేస్తూ సేవా భావాన్ని చాటుకుంటున్నారు. ఎర్రటి ఎండల్లో కాలినడక ప్రయాణంతో అడుగడుగున శివ నామాన్ని స్మరించుకుంటూ వస్తున్న భక్తులకు శివ స్వాములకు గ్రామస్తులు చేస్తున్న ఉచిత భోజన సదుపాయాన్ని భక్తులు శివ స్వాములు అభినందించారు.

## మహాశివరాత్రి విజయవంతం చేయాలి

**డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి**



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా జరుగు ఉత్సవాలను అధికారులు, సచివాలయంల సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిఏర్పాట్లు కల్పించి విజయవంతంగా నిర్వహించాలని డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో అధికారుల, సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా డిఎల్ డిఓ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సలహాలు సూచనల మేరకు అధికారులు సచివాలయ సిబ్బంది సమిష్టికృషితో మహాశివరాత్రి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి, దేవస్థానం ఈఓ శ్రీగిరిరాజ నరసింహబాబు,ధర్మకర్త కె.చినఆదినారాయణ, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రముఖ నాయకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షర కేంద్రాన్ని పరిశీలించిన డిడిఓ రాంబాబు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘంలో అక్షర ఆంధ్ర కేంద్రాన్ని కందుకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి రాంబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చదువు ఆవశ్యకత గురించి వివరించారు. వారి వెంట డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగాకుండా ఏర్పాట్లు

**సూర్యప్రతినిధి, బాపట్ల**

మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. మహాశివరాత్రి పండుగ సందర్భంగా 65 శివాలయాలలో ఉత్సవాలు జరుగుతాయని కలెక్టర్ చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. దేవాలయాలలో పూజా కార్యక్రమాల కొరకు భక్తులు పెద్ద సంఖ్యలో చేరితే సురక్షితమైన విధానంలో క్రమబద్ధంగా నియంత్రణ చేయాలన్నారు. ప్రతి ఆలయంలో క్యూ పద్ధతిని అమలు చేయాలన్నారు. అలాగే విగ్రహాల భద్రత, దొంగతనాలు, తొక్కిసలాట జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్ల




సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజలు అధికంగా వచ్చే ఆలయాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఆదిపత్యం కొరకు గొడవలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు కలిగితే కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కి సమాచారం ఇవ్వాలన్నారు. మహాశివరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఈనెల 14, 15, 16 తేదీల వరకు మద్యం దుకాణాలు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. 5 వేల నుంచి ఒక లక్ష జనాభా హాజరయ్యే శివాలయాలు ఆరు ప్రాంతాల్లో ఉన్నట్లు గుర్తించామన్నారు. అమర్తలూరు మండలంలో గోవాడ గ్రామం, రేపల్లె మండలం అడవిపల్లి గ్రామంలో బాల కోటేశ్వర స్వామి దేవాలయం, చిన్నగంజాం మండలం సోపిరాల గ్రామం, చిన్నగంజాం మండలం బాలకోటేశ్వర స్వామి దేవాలయం, చండూరు మండలం బాలకోటేశ్వర స్వామి దేవాలయం కొల్లూరు మండలం కోటిపల్లి శివాలయాలకు అత్యధిక సంఖ్యలో జనాభా వస్తారన్నారు. ప్రతి ఆలయం వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు 200 లీటర్ల సామర్థ్యం ఉండే రెండు డ్రమ్ములకు నీరు నింపి బకెట్లో అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డి ఎల్ డి వో లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## వాసవి వృద్ధుల ఆశ్రమంలో ఉచిత వైద్య శిబిరం

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని వాసవి వృద్ధుల ఆశ్రమంలో జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ ఫణి కుమార్ వృద్ధులకు బీపి, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమిషనర్ శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరై వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వృద్ధులు ఆరోగ్యంగా ఉండేందుకు ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగకరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు అన్న రంగనాయకులు, స్వర్ణ వార్డు సంక్షేమ కార్యదర్శి రామాంజినేయులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు, జివిస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలి: కలెక్టర్

**సూర్యప్రతినిధి, బాపట్ల**

సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చెరుకుపల్లి మండలం అరుంబాక గ్రామంలో ఉన్న సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ ముందుగా సచివాలయ సిబ్బంది అందరూ బయోమెట్రిక్ అటెండ్స్ వేశారా లేదని పరిశీలించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ విఆర్ఓ సుబ్బారావు వేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పంచాయతీ పరిధిలో రేషన్ షాపులు ఎన్ని ఉన్నాయి, రేషన్ పంపిణీలో 77% ఉంది ఏ కారణం చేత రేషన్ పంపిణీ వంద శాతం పూర్తి చేయలేకపోవడానికి కారణమేమని వి ఆర్ ఓ ను ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందికి ప్రజా సానుకూలతపై పూర్తిగా అవగాహన లేదని ఆర్డీఓను తహశీల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించారు.



స్కూల్ ఎడ్యుకేషన్ సంబంధించి ప్రజా సానుకూలత లో ఎన్ని ప్రశ్నలుంటాయిని, గత వారంలో సచివాలయ ద్వారా ఏమేమి సేవలో ఎన్ని చేశారని వివరాలను డిజిటల్ అసిస్టెంట్ ను ప్రశ్నించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ నిర్వహిస్తున్న విధులు గురించి సచివాలయ పరిధిలో ఏ ఏ శాఖ ద్వారా ఎన్ని పనులు జరుగుతున్నాయి ఎన్ని పనులు పూర్తయ్యాయి వంటి వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ మండల పరిధిలోని వివిధ శాఖల ఏఈలు వారి ఫోన్ నెంబర్లు అన్ని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ఏ ఈ ని కలెక్టర్ ఫోన్ ద్వారా ఈ సచివాలయం పరిధిలో జరుగుతున్న పనులు వివరాలను ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు పూర్తిగా తెలుసునా లేదని ఏ ఈ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని సిబ్బందిని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధికారులకు జారీ చేసే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారిని ఇన్ రాజ్యలక్ష్మి, రామలక్ష్మి, తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, మండల స్పెషల్ ఆఫీసర్ మాధవి, పంచాయతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే వెట్టిచాకిరి నిర్మూలన: జడ్జి బి.రూపశ్రీ

కనిగిరి, మేజర్‌న్యూస్: వెట్టి చాకిరి నిర్మూలన చట్టం-1976 అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి పౌరుడు ఈ చట్టంపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జడ్జి బి. రూపశ్రీ పిలుపునిచ్చారు. స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా గురువారం కనిగిరి కోర్టు ఆవరణలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, వెట్టి విమోచన కూటమి,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జడ్జి బి. రూపశ్రీ మాట్లాడుతూ 1976లో కేంద్ర ప్రభుత్వం వెట్టి చాకిరి వంటి అమానవీయ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ఈ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తుచేశారు. అప్పు పేరుతో బెదిరింపులతో బలవంతంగా పని చేయించడం చట్టవిరు ద్ధమని అలాంటి చర్యలకు




కఠిన శిక్షలు విధించే నిబంధన లు ఉన్నాయని తెలిపారు. ఎక్కడైనా వెట్టి చాకిరి కొనసాగు తున్నట్లు తెలిసినా వెంటనే సంబంధిత ప్రభుత్వ అధికా రులకు, న్యాయ సేవాధికార సంస్థలకు సమాచారం ఇవ్వా లని అలాగే న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు 112కు కాల్ చేయవచ్చునని సూచించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, వెట్టి విమోచన కూటమి ప్రతినిధులు, కోర్టు సిబ్బంది, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజల కోసమే జీవితం ఇరిగినేని తిరుపతి నాయుడు





పామూరు, మేజర్‌న్యూస్: కనిగిరి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ఇరిగినేని తిరుపతి నాయుడు ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన బాటలో నేటి యువత పయనించాలి అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధనరావు అన్నారు. ఇరిగినేని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే మోపాడు బస్టాండ్ వద్ద ఉన్న ఇరిగినేని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగినేని కుటుంబ సభ్యులు ఇరిగినేని రవీంద్రబాబు,పువ్వాడి వెంకటేశ్వర్లు, అరసుమల్లి ప్రభాకర్ చౌదరి, పువ్వాడి వెంకటేశ్వర్లు బిల్డర్, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, మోరుబో యిన నరసింహారావు, గడ్డం బాలసుబ్బయ్య, సయ్యద్ అమీర్ బాబు, షేక్ గౌస్ బాషా, మార్నేని రామకృష్ణ, చీమలదిన్నె రవీంద్రబాబు, రేగలగడ్డ కోటేశ్వరరావు, ఆరెకొండ హరిప్రసాద్, కొంపల్లి వెంకట రాజేంద్ర, కోప్పల్లి నాగేశ్వరరావు, దయుండే శివశంకర్, దారపనేని సుబ్బారావు, గుర్రం వెంకటేశ్వర్లు, కోటపాటి రాజా, కొండిశెట్టి రమణయ్య, మెడబలిమి ముసలయ్య,టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## విద్యకు దేవత పర్యావరణానికి మహనీయుడు

పామూరు, మేజర్‌న్యూస్: సీతారాంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహం, పద్మశ్రీ వనజీవి రామయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు గురజాల శ్రీనివాసులు ప్రజాపతి తెలిపారు. సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ రావు తమ నాన్న పేరుమీద సరస్వతి దేవి విగ్రహాన్ని అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ భావితరాల సంరక్షణ నినాదంతో జీవితాంతం మొక్కలు నాటి దేశానికి ఆదర్శంగా నిలిచిన పద్మశ్రీ వనజీవి రామయ్య విగ్రహాన్ని పాఠశాలలో ఏర్పాటు చేయడానికి యాజమాన్యం అవకాశం కల్పించిందని తెలిపారు. విగ్రహావిష్కరణ కార్యక్రమంలో వనజీవి రామయ్య చిత్ర దర్శకులు వేముగంటి లింగస్వామి ధర్మ పత్ని జానకమ్మ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పారు. మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తామని,



వేసవికాలంలో సురక్ష బస్టాండ్ వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రజాపతి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి పూజను ప్రోత్సహిస్తూ ఉచితంగా మట్టి గణపతులను అందిస్తున్నామని, భవిష్యత్తులో మహిళలకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఎంఈఓ వీరస్వామి, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, సంస్థ అధ్యక్షులు ఇండ్ల లక్ష్మణ్, సలహాదారు గంగాధర వీరయ్య, బీరం సుధాకర్ రెడ్డి, సీతారాంపురం సర్పంచ్ పిచ్చయ్య, జ్యోతి, ఈవెంట్స్ జ్యోతి, భరతనాట్య గురువు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలకు ఉత్తర్వులు

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలుగా ఉన్న రూ.1,200 కోట్లను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయం రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలకు ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని విద్యార్థి వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా కనిగిరిలో తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అధ్వర్యంలో స్థానిక చర్చి సెంటర్ వద్ద విద్యార్థులు, తెలుగు యువత, పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి




పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలను తెలియజేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తెలుగు యువత, తెలుగు మహిళలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.


# స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఒంగోలుకు మంచి ర్యాంకు రావాలి

## కార్పొరేషన్ శానిటేషన్ సిబ్బందికి కమిషనర్ వెంకటేశ్వరరావు సూచన



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేలో ఈ సంవత్సరం ఒంగోలు కార్పొరేషన్‌కు మంచి ర్యాంకు వచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్పొరేషన్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు కోరారు. కార్పొరేషన్ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షణ సర్వేకు సంబంధించి శానిటేషన్ సిబ్బందికి ఒకరోజు సామర్థ్య వికాస, శిక్షణా కార్యక్రమం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో కమిషనర్ పాల్గొని మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వేను విజయవంతం చేయడానికి సిబ్బంది అంతా శక్తి వంచన లేకుండా కృషి చేయాలని కోరారు. నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కట్టుబడి ఉండాలని సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ విడుదల చేసిన మార్గదర్శకాలు, సూచనలను ఈసందర్భంగా కమిషనర్ వివరించారు. ఈ కార్యక్రమానికి నాలెడ్జ్ పార్ట్‌నర్‌గా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వ్యవహరించి శిక్షణ అందించింది. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా సిబ్బందిలో అవగాహన పెరిగి, స్వచ్ఛ సర్వేక్షణలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తంచేశారు.కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎం వైష్ణవి, శానిటరి సూపర్‌వైజర్ ఎన్ పిచ్చయ్య మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రత, ప్రజల భాగస్వామ్యం, వ్యర్థాల వేరు చేయడం ఆరోగ్య పరిరక్షణ అంశాలలో సిబ్బంది చురుకుగా పనిచేయాలని సూచించారు. శిక్షణలో పొందిన మార్గదర్శకాలను ఫీల్డ్‌స్థాయిలో అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ రామ కృష్ణ, ఒంగోలుశానిటరి ఇన్‌స్పెక్టర్ షేక్‌బాజ్జీ, మెప్మా రిసోర్స్ పర్సన్‌లు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌ని కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: వెలగపూడి సచివాలయంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం అసెంబ్లీలో డిప్యూటీ సీఎం ఛాంబర్లో కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని పలు సమస్యలను ఆయనకు వివరించారు. ముఖ్యంగా రేపు వచ్చే శివరాత్రి సందర్భంగా అటవీ ప్రాంతంలో ఉన్న దిగువమెట్ట రేంజ్ పరిధిలో గల గుండ్ల బ్రహ్మేశ్వరం వెళ్లేందుకు అనుమతి మంజూరు చేయాల్సిందిగా కోరగా వెంటనే చేయిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా వస్తున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి సమస్య తలెత్తకుండా గిద్దలూరు నియోజకవర్గనికి నిధులు కేటాయించి, ట్యాంకర్ల ద్వారా అవసరమైన ప్రదేశాలలో నీటిని తరలించి ప్రజలకు అందించేందుకు నిధులు మంజూరు చేయాలని డిప్యూటీ సీఎంకి విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం నియోజకవర్గ అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి తెలిపారు.

# శ్రీశైలం ఘాట్‌లో ట్రాఫిక్ నివారణకు చర్యలు

## అంతరాయం లేకుండా సమగ్ర చర్యలు - జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనానికిభారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్న నేపథ్యంలో దోర్నాల నుండి శ్రీశైలం వరకు ఉన్న ఘాట్ రోడ్డులో ఎటువంటి ట్రాఫిక్‌అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఇంచార్జ్ ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక పోలీసు బృందాలు, హైవే పేట్రోలింగ్ వాహనాలు, టోయింగ్ వెహికల్స్ సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణకొనసాగుతుందని పేర్కొన్నారు. భద్రతా చర్యలు ఉ ట్రాఫిక్ నియంత్రణ. ఘాట్ రోడ్డులో అనుభవం ఉన్న డ్రైవర్ల వాహనం నడపాలి అన్నారు. రోడ్డుకు ఇరువైపులా వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించరాదు. డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయబడింది. రద్దీ సమయాల్లో అదనపు పోలీస్ సిబ్బందిని మోహరించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తాము. భారీ వాహనాల రాకపోకలను నియంత్రించి, వాటికి నిర్దిష్ట సమయాలు కేటాయించబడతాయి. ప్రమాదాలను నివారించేందుకు హెచ్చరిక బోర్డులు, సూచికలు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రమాద ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు విధుల్లో ఉంటాయి. ప్రయాణికులకు సూచనలు,ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలి. ఘాట్ రోడ్డులో అతి వేగం, ఓవర్‌టేకింగ్ పూర్తిగా నివారించాలి. అనవసరంగా రోడ్డు పక్కన వాహనాలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదు. నైపుణ్యం కలిగిన డ్రైవర్లతోనే ప్రయాణం చేయాలి. వాహనాల బ్రేకులు,టైర్లు, ఇంజిన్ పరిస్థితి ముందుగా తనిఖీ చేసుకోవాలి. పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలను గౌరవించి సహకరించాలి. ప్రయాణికులు, భక్తులకు ట్రాఫిక్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని మహాశివరాత్రి వేడుకలను శాంతియుతంగా, సజావుగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# మహాశివరాత్రి ఏర్పాట్లపై సమావేశం



పొన్నలూరు, మేజర్ న్యూస్: పొన్నలూరు తహశీల్దార్ కార్యాలము లో ఆదివారం నాడు మహా శివరాత్రి పర్వదినము సంధర్భముగా చెన్నిపాడు పంచాయతీ పరిధి లో సంగమేశ్వరం ఆలయంలో భక్తుల రద్దీ సందర్భము గా బందోబస్త్, వైద్య శిబిరాలు, మరియు సధుపాయల నిమిత్తము రెవెన్యూ శాఖ, పోలీసు శాఖ, పంచాయతీ & గ్రామీణాభివృద్ధి శాఖ, వైద్య శాఖ, వెలుగు శాఖ, విద్యుత్ శాఖ తధితర శాఖల వారి ఉద్యోగులు తో టీమ్ లు ఏర్పాట సందర్భము గా తహశీల్దార్ వి. పుల్లారావు ఆధ్వర్యములో మండలంలో వున్న అందరు మండల్ లెవెల్ ఆఫీసర్స్, ఎస్సై, ఎంపీడీవ, మెడికల్ ఆఫీసర్స్, డిప్యూటీ ఎంపీడీవో పి ఆర్, ఏపీఎం, ఏపీవో, ఎలక్ట్రికల్ ఏఈ, చెన్నిపాడు పంచాయతీ కార్యదర్శి, చెన్నిపాడు వీఆర్వో,వీఆర్ఏలు చెన్నిపాడు సచివాలయం సిబ్బంది తధితరలు అందరు తో తహశీల్దార్ గురువారం రోజున సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండలంలో అందరు ప్రజాప్రతినిధులు పాల్గోని తగు సలహాలు, సూచనలు ఇవ్వడము జరిగినది .

# భారత్ ఒలంపిక్స్‌లో మారుతికి బంగారు పతకం

## అభినందించిన జేసి కల్పనా కుమారి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఫిబ్రవరి 2 నుంచి 7 వరకు మహర్షి దయానంద విశ్వవిద్యాలయం (రోతక్) న్యూఢిల్లీలో జాతీయస్థాయి అథలిటిక్స్ ఛాంపియన్షిప్ స్పెషల్ భారత్ ఒలంపిక్స్ లో సీనియర్ విభాగం షాట్ పుట్ నందు బంగారు పతకం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెన్నూరు విద్యార్థి వెలిది మారుతి ప్రసన్నకుమార్ గురువారం జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారిని ప్రకాశం భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మారుతిని ఆమె అభినందించి భవిష్యత్తులో మరిన్ని పతకాలు పొందుకోవాలని ఆకాంక్షించారు.



జాయింట్ కలెక్టర్‌ను కలిసిన వారిలో విద్యార్థి తండ్రి వెంకటేశ్వర్లు, శిక్షకుడు కోనూరి హనుమంతరావు కూడా ఉన్నారు.

# ఐఐటీ ఇంటర్న్‌షిప్‌కు ప్రకాశం విద్యార్థులు ఎంపిక



కందుకూరు: ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ఐఐటీ తిరుపతిలో మూడు నెలల ఇంటర్న్‌షిప్‌కు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచిందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వారిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం నుండి ఏడుగురు, మెకానికల్ విభాగం నుండి ఇద్దరు విద్యార్థులు ఉన్నారు. ఈ ఇంటర్న్‌షిప్‌లో ఎమర్జింగ్ టెక్నాలజీస్‌లో భాగంగా త్రీడీ ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అప్లికేషన్స్ వంటి అంశాల్లో ట్రైనింగ్‌తో పాటు ప్రాజెక్ట్ డిజైన్‌పై ప్రత్యేక శిక్షణ అందుకుంటారని ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, వారికి మార్గదర్శకత్వం వహించిన ఆర్ & డి డీన్ డాక్టర్ ముప్పా లక్ష్మణరావు, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ కె.సింగయ్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగాధిపతి డాక్టర్ కె.సుబ్బారెడ్డిను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాలలో రీసెర్చ్, ఎంటర్‌ప్రెన్యూర్షిప్ సెల్స్ ద్వారా విద్యార్థులకు స్టార్ట్‌అప్స్ ప్రారంభించేందుకు తగిన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత తరం విద్యార్థులకు చదువుతో పాటు ఇతర నైపుణ్యాలు కూడా అత్యంత ముఖ్యమని, ఆ దిశగా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చదలవాడ రవికుమార్ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు పేపర్ పబ్లికేషన్స్, ప్రొడక్ట్ తయారీ, పేటెంట్ దరఖాస్తులు, కాన్ఫరెన్సులు, ఇంటర్న్‌షిప్స్, ప్లేస్‌మెంట్ ట్రైనింగ్ వంటి అన్ని రంగాల్లో సమగ్ర శిక్షణ అందించి ఉద్యోగ మార్కెట్లో మెరుగైన అవకాశాలు సాధించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ వరపర్ల హరిబాబు, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

# జిల్లాలో ఐరన్ ఒర్ త్రవ్వకాలకు జిందాల్ సంస్థకు అనుమతులు

## -భూముల కేటాయించడానికి సర్వే చేపట్టాలి
## -జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో ఐరన్ ఒర్ తవ్వకాలకు జిందాల్ సంస్థకు భూములు కేటాయించడానికి సర్వే చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజబాబు అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని ఆయన చాంబర్‌లో జిందాల్ సంస్థకు ఐరన్ ఓర్ తవ్వకాలకు భూముల కేటాయింపుపై జిల్లా కలెక్టర్ జిందాల్ సంస్థ ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాలలో జిందాల్ సంస్థ ఐరన్ ఒర్ త్రవ్వకాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని ఆయన చెప్పారు. ఐరన్ ఓర్ త్రవ్వకాలకు వలేటి వారిపాలెం మండలం, లింగసము ద్రం మండలాలలో 5000 ఎకరాల భూములు కావసి ఉందని ఆయన చెప్పారు. అద్దంకివారిపాలెం, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో 1340 హెక్టార్లలో అటవీ భూములు ఉన్నాయని వాటినిమార్పిడి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధి కారులకు చెప్పారు. ఐరన్ ఓర్ బ్లాక్స్ వద్ద మొక్కలు నాటడానికి మరో 1500 ఎకరాలు భూములు అవసరం అని చెప్పారు. ఈ సమావేశంలో గనుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా అటవీశాఖ అధికారి వినోద్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇ.ఇ విజయ మోహన్, జిందాల్ సంస్థ ప్రతి నిధులు కిరణ్, లింగసముద్రం తాసిల్దార్ హుస్సేన్, వలేటివారిపాలెం తాసిల్దార్ హనుమాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాలినేని వ్యాఖ్యలపై దుమారం

**మొదటి పేజీ తరువాయి** వ్యక్తమవుతున్నాయి. ఇటీవల వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చిన బాలినేని, మళ్లీ వైసీపీ పంచన చేరతారన్న ప్రచారం కూడా వేగం అందుకుంది. తాజా వ్యాఖ్యలు ఆ ఊహాగానాలకు మరింత బలం చేకూర్చాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. జ

ఎమ్మెల్సీ పదవులపై మాట్లాడుతూ 'పదవి టైం వచ్చినప్పుడు వస్తుంది. లేకపోతే జనరల్ కోఆర్డినేషన్ ఇస్తాం" అని చెప్పడం కూడా పార్టీ అంతర్గత రాజకీయాలపై చర్చకు దారి తీసింది. 'పవన్ కళ్యాణ్ ఇష్టం' అని చెప్పడం ద్వారా తాను నిర్ణయాధికారం కలిగిన వ్యక్తి కాదన్న సంకేతం ఇచ్చారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. మొత్తానికి, బాలినేని తాజా వ్యాఖ్యలు ఆయన రాజకీయ భవిష్యత్తుపై కొత్త ప్రశ్నలు లేవనెత్తాయి. బాలినేని వ్యాఖ్యలు జనసేనలో ఆయన భవిష్యత్తు పై, అలాగే వైసీపీతో ఆయన అనుబంధం పై కొత్త సందేహాలకు తావిస్తున్నాయి. రాజకీయంగా ఆయన తదుపరి అడుగు ఏమిటన్న దాని పై ఆసక్తి నెలకొంది. జనసేనలో కొనసాగుతారా? లేక మళ్లీ పాత గూటికే చేరుతారా? అన్నదానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ కొనసాగుతోంది. మాజీ బాలినేని శ్రీనివాస్ రెడ్డి వైసీపీని వీడి. జనసేన గూటికి చేరినా...పరిస్థితులు ఏమి అనుకూలించడం లేదట! ఆయన జనసేనలో చేరినా.. వైసీపీ కోవర్టునేనని ఇప్పటికీ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పార్టీలో అసంతృప్తి నాయకుడిగానే బాలినేని మిగిలిపోయారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయన రాజకీయ పరిస్థితి అయోమయంగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

గత ఎన్నికల తర్వాత జనసేన గూటికి చేరిన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి రాజకీయ భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంది. ఆయన జనసేనలో చేరినా వైసీపీ కోవర్టునేనని ఇప్పటికీ కూటమి నేతలు ఆరోపిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా ఆ పార్టీలో అసంతృప్తి నాయకుడిగానే బాలినేని మిగిలిపోయారు. వైసీపీలో మంత్రిగా పనిచేసినా తనకు సరైన గుర్తింపు ఇవ్వలేదని.. రెండున్నరేళ్లు మాత్రమే మంత్రి ఇచ్చారని అసంతృప్తి వ్యక్తం చేస్తూ చాలాసార్లు అలకపాన్పు ఎక్కిన సంగతి తెలిసిందే.

ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయి కూటమి అధికారంలోకి వచ్చాక పవన్ కల్యాణ్ నేరుగా బాలినేనిని పార్టీలోకి తీసుకున్నారు. ఆయన కూడా ఉత్సాహంగా జనసేనలో చేరారు. బాలినేని జనసేనలో చేరి ఏడాది దాటినా ఇప్పటికీ పార్టీలో సెట్ అయిపోలేదట! పార్టీ నుంచి వెళ్లిపోయినందుకు అటు వైసీపీ నేతలు అప్పుడప్పుడు ఆయనపై దుమ్మెత్తిపోస్తున్నారు. ఇటు కూటమి పార్టీల లీడర్లు కూడా బాలినేని వైసీపీ కోవర్ట్ అంటూ టార్గెట్ చేస్తున్నారు. ఈ క్రమంలో జిల్లాలో బాలినేనికి పరిస్థితులు అనుకూలంగా కనిపించడం లేదట. లోకల్ టీడీపీ లీడర్లు బాలినేనికి వ్యతిరేక గళం వినిపిస్తూనే ఉన్నారు. ఇక జనసేన నాయకులు బాలినేనిని దగ్గరకు రానివ్వడం లేదు. ఇవన్నీ గమనించిన బాలినేని శ్రీనివాస రెడ్డి తిరిగి వైసీపీలోకి వస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున సాగుతోంది.

### ఏ టైమ్‌లో ఈక్వేషన్స్ కుదరలేదు!

బాలినేనిని పార్టీలోకి తీసుకున్నప్పుడే ఆయనకు ఎమ్మెల్సీ పోస్ట్ ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితిని చూస్తే ఆయనకు జనసేనలో అంతగా ప్రాధాన్యత లేదనిపిస్తోంది. ఒంగోలు లో ఆయన మీడియాతో మాట్లాడిన సమయంలో కూడా ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్ష పదవి పై దాట వేత ధోరణిని అవలంభించారు. దీంతో మొత్తానికి జనసేన లో కూడా బాలినేనికి టైమ్ బాలేదన్న చర్చ జరుగుతోంది. దీంతో ఆయన సొంత గూటికి చేరుతారనే ప్రచారం జరుగుతోంది.

## తీరనున్న ముంపు సమస్య

**మొదటి పేజీ తరువాయి** చిన్నగంజాం, పర్చూరు, మార్టూరు,యద్దనపూడి, ఇంకొల్లు ,కారంచేడు, చీరాల, వేటపాలెం, బాపట్ల మండలాల పరిధిలో పంట పొలాలకు రక్షణ కవచంగా నిలవనుంది. మొత్తం 7.500 కిలోమీటర్ల మేర ఆధునికీకరణ పనులు చేపట్టే దిశగా చర్యలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు.ఈ నిధుల మంజూరులో పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి కీలకమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. రోంపేరు డ్రెయిన్ సమస్యపై పలుమార్లు ఉన్నతాధికారులతో సమావేశమై రైతుల ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు అధికారులు తెలిపారు. కృష్ణా డెల్టా పరిధిలో కాల్వలు, డ్రెయిన్‌ల పునరుద్ధరణ అత్యవసరమని వివరిస్తూ సమగ్ర ప్రతిపాదనలు అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి కృషి ఫలితంగా డెల్టా ప్రాంత పునరుద్ధరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు వెల్లడించారు. సాగునీటి వసతుల బలోపేతంతో వ్యవసాయ రంగానికి బలమైన పునాది వేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. డెల్టా ప్రాంతంలో కాల్వల పునరుద్ధరణ, డ్రెయిన్‌ల శుద్ధీకరణ పనులు దశలవారీగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. రోంపేరు డ్రెడ్జింగ్ ఆ దిశగా కీలక అడుగుగా నిలుస్తోంది.నిధుల మంజూరుతో పర్చూరు, చీరాల పరిసర ప్రాంత రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. సాగునీటి సమస్యలు తగ్గి పంటల దిగుబడి పెరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# పాలక 'బీచ్ ఫెస్టివల్'కు సర్వం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి** రెండు రోజుల పాటు పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహణ క్యాక్రమాల ఏర్పాట్లు వివరించారు. అనంతరం సాయంత్రం పాలక బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లును పరిశీలించారు. జరుగుతున్న పనులు, స్టాల్స్ ఏర్పాటు గురించి అడిగి తెలుసుకున్నారు. బీచ్ ఫెస్టివల్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట, బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాజాబాబు అధికారులకు ఆదేశించారు.





**సాగర హారతి**

మహాశివరాత్రి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవంలో పురోహితుల వేదమంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో సముద్ర హారతి ఉంటుంది. ప్రత్యేక కార్నివాల్‌తో పాటు కొమ్ము కొయ్య, తప్పెట గుళ్ళు, ధింసా, కాళిక, పులి వేషాలు వంటి వివిధ రకాల సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు ఉంటాయి. ప్రముఖ యాంకర్ సుమ, జబర్దస్త్, ఆర్కెస్ట్రా బృందం నిర్వహించే వినోద కార్యక్రమాలు. స్వర్ణాంధ్ర -2047 ఇతివృత్తంతో పాటు మహా శివుని భారీ సైకత శిల్పాలను ఏర్పాటు చేస్తున్నారు. సముద్రతీరంలో మరిన్ని కాంతి వెలుగులు నింపేలా క్రాకర్స్ షో, ఆసక్తి ఉన్నవారు వినియోగించుకునేలా, సందర్శకులలో సరికొత్త అనుభూతిని నింపేలా హెలీటూరిజంను అందుబాటులోకి తెస్తున్నారు. ప్రత్యేక ఆకర్షణ కోసం గుర్రాలు, ఒంటెల ప్రదర్శన కూడా ఉంటుంది. సముద్రంలో స్పీడ్ బోట్ రైడింగ్, జెట్ రైడింగ్ చేసే అవకాశం, బీచ్ వాలీ బాల్, బీచ్ కబడ్డీ వంటి ఆటలు వుంటాయి. అవసరానికి ఉపయోగించు కునేలా 50 మంది గజఈతగాళ్ళను సిద్ధంగా ఉంచుతున్నాము. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు, వివిధ రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన ఆహార రుచులను సందర్శకులకు అందుబాటులో ఉంచేలా ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నాం. ఆహార పదార్థాల నాణ్యతను ఎప్పటి కప్పుడు పరిశీలించేందుకు ఫుడ్ ఇన్స్పెక్టర్‌కు భాధ్యతలు అప్పగించాము.

కమాండ్ కంట్రోల్ రూమ్స్: జిల్లా కేంద్రంలో 1077 నెంబరుతో ఏర్పాటు. పాకలలో 6 నెంబర్లతో కమాండ్ కంట్రోల్ రూము ఏర్పాటు. 9281034469, 9281034470, 9281034471, 9281034473, 9181034491, 9281034492,



ప్రత్యేక గుర్తింపు పొందిన ఉత్పత్తులను, ప్రజలను ఆకట్టుకునే వివిధ రకాల వస్తువలను ప్రదర్శించేలా, విక్రయించేలా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాము. ప్రత్యేక గుర్తింపు పొందిన ఉత్పత్తులను, ప్రజలను ఆకట్టుకునే వివిధ రకాల వస్తువులను ప్రదర్శించేలా, విక్రయించేలా స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నాము. పెద్ద ఎత్తున వచ్చే సందర్శకులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. బహిరంగ ప్రదేశాలతో పాటు ఫుడ్ కోర్ట్ లు, స్పోర్ట్స్ జోన్స్, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక వద్ద, ఈ వేడుకలకు ప్రవేశ మార్గాల వద్ద పారిశుధ్యం కోసం తడిచెత్త, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించేలా ప్రత్యేకంగా డస్ట్ బిన్‌లు ఏర్పాటు చేస్తున్నాము. ఫుడ్ కోర్ట్స్, టాయిలెట్ల వద్ద హ్యాండ్ వాషింగ్ స్టేషన్లు, సానిటైజర్ డిస్పెన్సర్లను ఏర్పాటు చేస్తున్నాము. సందర్శకుల కోసం స్థానికంగా ఉన్న టాయిలెట్ల తో పాటు 75 ఎకో ఫ్రెండ్లీ మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నాము. విఐపిలకు, దివ్యాంగులకు వేరువేరుగా ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నాము. సందర్శకులకు శుద్ధమైన తాగు నీటిని అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు స్థానికంగా చేపట్టాము. దివ్యాంగులకు అవసరమైన వీల్ చైర్లు కూడా అందుబాటులో వుంచుతున్నాము. ఈ ఉత్సవంలో ఒక ప్రధాన మెడికల్ క్యాంప్ తో పాటు వివిధ ఈవెంట్ల వద్ద మినీ మెడికల్ క్యాంప్స్ కూడా ఏర్పాటు చేస్తున్నాము. అడ్వాన్స్ లైఫ్ ఎక్విప్మెంట్, మందులతో కూడిన అంబులెన్స్ లను అందుబాటులో వుంచుతు న్నాము. అగ్ని ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు, రద్దీ ప్రదేశాలలో అగ్ని మాపక పరికరాలను, సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నాము.

**పటిష్ట బందోబస్తు**

పెద్ద సంఖ్యలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, విఐపి, వివిఐపిలు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నం దున జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ అధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలీస్ సిబ్బందితో పాటు ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ కార్యకర్తల సేవలను కూడా వినియోగించుకుంటున్నాము. అవసరమైన ప్రదేశాల్లో సిసి టివిలను ఏర్పాటు చేస్తున్నాము.

## వైభవంగా శ్రీ నిర్మమహేశ్వర స్వామి తెప్పోత్సవ ఏర్పాట్లు

పొదిలి, మేజర్‌న్యూస్; పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి తెప్పోత్సవ వేడుకలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్న ఈ మహా వేడుకకు సంబంధించిన పనులను ఆలయ కమిటీ గురువారం అధికారికంగా ప్రారంభించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఆలయ చైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తెప్పోత్సవ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురం నియోజకవర్గ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సూచనల మేరకు, ఈ ఏడాది తెప్పోత్సవాన్ని గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా, కన్నుల పండువగా నిర్వహించనున్నట్లు తెలిపారు.పొదిలి పరిసర ప్రాంతాల భక్తులే కాకుండా, జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. భక్తులందరూ ఈ వేడుకకు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు జి.సి. సుబ్బారావు, గునుపూడి మధు, భవాని శ్రీనివాస్, రాజా, ఆలయ కమిటీ సభ్యులు నూతక్కి నాగేశ్వరరావ మాజీ ఉపసర్పంచ్ జిలాని భాష చినాలకట్ల సొసైటీ అధ్యక్షులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ,భక్తులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా ఎస్.రాజేష్ బాధ్యతల స్వీకారం




పొదిలి, మేజర్ న్యూస్: పట్టణ పోలీస్ స్టేషన్ నూతన సబ్ ఇన్ స్పెక్టర్ గా ఎస్. రాజేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. మార్కాపురం జిల్లా పరిధిలోని పొదిలికి బదిలీపై వచ్చిన ఆయన, బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గతంలో రాజేష్ రామయపట్నం మెరైన్ ఎస్సైగా విధులు నిర్వహించారు. అక్కడ సమర్థవంతంగా పనిచేసిన ఆయన, బదిలీపై ఇప్పుడు పొదిలికి చేరుకున్నారు. గత రెండు నెలలుగా పొదిలి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పోస్టు ఖాళీగా ఉండటంతో పట్టణంలో శాంతిభద్రతల పర్యవేక్షణలో కొంత ఇబ్బంది ఏర్పడింది. స్థానిక ప్రజలు కూడా అధికారి లేక సమస్యలు ఎదుర్కొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై రాజేష్‌కు పోలీస్ సిబ్బంది మరియు స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఏ ఐ టి యు సి, సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె

కొనకనమిట్ల, మేజర్ న్యూస్: కొనకనమిట్లలో ఏఐటీ యూసీ, సిఐటియు, రైతు, వివిధ కార్మికసంఘాలు ఆధ్వర్యంలో శుక్రవారం సార్వత్రిక సమ్మె జరిగింది. దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెలో భాగంగా ప్రభుత్వ బ్యాంకులు, కార్యాలయాలను మూయించి వేశారు. మండల సముదాయం నుంచి ర్యాలీ చేస్తూ బస్టాండ్ సెంటర్ కు చేరుకొని కేంద్ర ప్రభుత్వం తీరుపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నాయకులు పి బాలనర్సయ్య, కే కోటేశ్వరరావు, శ్రీను, కొండయ్య తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టైలర్ల సంఘం అధ్యక్షులు ఎం వెంకట చెన్నారావు, కాసిం, అంగనవాడి కార్యకర్తలు, పి రాణి, విజయ కుమారి,అరుణ ఆయాలు మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పుల్లమ్మ, సభ్యులు, ఏఐటియుసి సిఐటియు, రైతు సంఘం నాయకులు ఎస్ వెంకటేశ్వర్లు, సి హెచ్ పెద్ద సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు. తొలుత సమ్మెకుసంబంధించిన కరపత్రాలు కార్యాలయాల్లో పంపిణీ చేశారు.

## తీరంలో యోగాసనాల సందడి



**మొదటి పేజీ తరువాయి** యోగాసనాలు వేశారు. పతంజలి యోగా కేంద్రం శిక్షకులు బాల సుబ్రమణ్యం పర్యవేక్షణలో ఈ కార్యక్రమం సాగింది. బీచ్ ఫెస్టివల్‌లో కూడా ఇదే ఉత్సాహంతో పాల్గొనాలని అతిధులు పిలుపునిచ్చారు. స్టెప్ సీఈవో శ్రీమన్నారాయణ, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఇంటి స్థలాలు లేని యానాదులను గుర్తించాలి: కలెక్టర్

సూర్యప్రతినిధి బాపట్ల

జిల్లాలో ఆధార్ కార్డు,రేషన్ కార్డు, ఇంటి స్థలాలు లేని యానాది కుటుంబాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. గురువారం చెరుకుపల్లి మండలం ఆరుంబాక పంచాయతీ, కమినేనివారి పాలెం గిరిజన కాలని నందు రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని గిరిజనులకు నిత్యావసర వస్తువులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఎన్ని యానాది కుటుంబాలు ఉన్నాయని, అందులో ఎంత మందికి ఆధార్,రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు ఉన్నాయా లేవాని పూర్తి సర్వే చేయాలని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారిని ఆదేశించారు. మండలాల వారిగా యానాది కుటుంబాలు ఎంత



మందికి ఆధార్ కార్డు లేదు,ఎంత మందికి రేషన్ కార్డు, ఎంత మందికి ఇంటి స్థలాలు ఉన్నాయా లేవని సర్వే చేయాలన్నారు. ముఖ్యంగా ఆధార్ కార్డు ఉంటేనే రేషన్ కార్డు వస్తుందని తెలిపారు. ఎంత మందికి ఆధార్ లేదన్న జాబితా తయ్యారు చేసి ఆధార్ క్యాంపు లు పెట్టి ఆధార్ కార్డులు తీయించుటకు చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ, సాధికారత అధికారిణి ఆదేశించారు.

బాపట్ల జిల్లా లోని నిరుపేదలైన యానాది కుటుంబాలకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యావసర వస్తువుల పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆరుంబాక పంచాయతీ,కమినేనివారి పాలెం గిరిజన కాలని నందు 10 యానాది కుటుంబాలకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా నిత్యవసర సరుకులు, దుస్తులు, ఒక బస్తా బియ్యం, కూరగాయలు, కిచెన్ కిట్లు, దుప్పట్లు, రగ్గులు, టార్పాలిన్ పట్టలను కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఆర్డీఓ యన్.రామలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ మరియు సాధికారత అధికారి అబ్బులు,తహశీల్దార్ సిహెచ్ పద్మావతి, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు నారాయణ భట్టు, పంచాయతీ సెక్రటరీ, వి ఆర్ ఓ , యానాది కుటుంబాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మేదూరికి జాతీయ పురస్కారం ప్రదానం



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: హేతువాద పత్రిక ఎడిటర్, విశ్రాంత బయోసైన్స్ టీచర్, ఇంకొల్లు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ అధ్యక్షులు, 60 హేతువాద, మానవవాద గ్రంథాల రచయిత, భారత హేతువాద సంఘ ప్రధాన కార్యదర్శి ఇంకొల్లుకు చెందిన మేదూరి సత్యనారాయణ కు కవిరాజు త్రిపురనేని రామస్వామి జాతీయ అవార్డు ను శుక్రవారం అందుకోనున్నారు. గుంటూరు లోని రాయపాటి వేంకట రంగారావు విద్యా కళాశాల సమావేశ మందిరంలో సాయంత్రం 4 గంటలకు ఈ అవార్డును అందించనున్నారు. అవార్డుతో పాటు మెమెంటో మరియు 50 వేల నగదు అందించనున్నారు. కార్యక్రమంలో గద్దె మంగయ్య, హైకోర్టు న్యాయవాది భైరవనేని నరేష్, విద్యావేత్త చెరుకూరి సృజన, ప్రధానోపాధ్యాయుడు అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, జర్నలిస్ట్ బత్తుల విల్సన్‌బాబులు చేతుల మీదుగా మేదూరి అవార్డును అందుకోనున్నారు. మేదూరి చేసిన హేతువాద ప్రచారానికి గాను 2026 సంవత్సరానికి ఈ జాతీయ అవార్డు వరించింది. మేదూరి గత 30 సంవత్సరాలుగా హేతువాద మానవవాద ఉద్యమంలో బాధ్యతాయుత క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు. ఉపాన్యాసకులుగా, రచయితగా 1995 నుంచి హేతువాద, మానవవాద ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నారు.



## విద్యార్థులకు స్లో సైక్లింగ్ పోటీలు

బాపట్ల, మేజర్‌న్యూస్: యువజన వారోత్సవాలలో భాగంగా మూడోవ రోజు విజయలక్ష్మిపురం రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వద్ద వివిధ స్కూల్స్ విద్యార్థులకు స్లో సైక్లింగ్ పోటీలు గురువారం నిర్వహించారు.సీనియర్లు స్లో సైక్లింగ్ పోటీలలో మొదటి బహుమతిఖ .అఖిల్ లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్, రెండవ బహుమతి ఐ. చందు లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్,మూడో బహుమతి ఎస్.కె కాలీషా అక్షర విద్య భవన్,జూనియర్స్ పోటీలలో స్లో సైక్లింగ్ లో మొదటి బహుమతి కె.రామ మల్లికార్జున్ లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్, రెండవ బహుమతి జి.నోయల్ డేవిడ్ బాపట్ల పబ్లిక్ స్కూల్, మూడో బహుమతి శివ సాయి లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ గెలుపొందారు. ఈ పోటీలకు బాపట్ల చుట్టుపక్కల ఉన్నటువంటి అన్ని స్కూల్స్ విద్యార్థులు పాల్గొని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటం జరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థిని విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని కల్పించడం చాలా సంతోషకరమనిరోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, ఇ. హరిబాబు, సీనియర్లు బుర్లె రామసుబ్బారావు, జెవి కృష్ణారావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50

సూర్యప్రతినిధి బాపట్ల

రబీ సీజను కు సరిపడా యూరియా జిల్లాలో రైతులకు అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి గురువారం నుండి రాబోయే 21 రోజుల కు జిల్లా రైతులకు సరిపడా 8017 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1400 ఎంటిఎస్, రైతు సేవ కేంద్రాలలో 1182 ఎంటిఎస్ . జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లలో 169 ఎంటిఎస్ ప్రైవేటు రిటైల్ వ్యాపారుల దగ్గర 2053 ఎంటిఎస్ మార్క్ ఫెడ్ గోదాములలో 2950 ఎంటిఎస్ టోకు



వ్యాపారుల దగ్గర 261ఎంటిఎస్ కంపెనీ గోదాములలో 2 ఎంటిఎస్ ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉంచడం జరిగిందని, 45 కిలోల యూరియా బస్తా కు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266.50. మాత్రమేనని, ఎవ్వరైనా ఎక్కువ ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.

## రొంపేరు వరద కాలువ పునరుద్ధరణకు శ్రీకారం



పర్చూరు, మేజర్ న్యూస్: కృష్ణా డెల్టా పరిధిలోని రొంపేరు వరద కాలువ పునరుద్ధరణ కు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషి ఫలించింది. బాపట్ల జిల్లాలో రొంపేరు వరద కాలువ పునరుద్ధరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రొంపేరు రైట్ ఆర్మ్ డ్రెయిన్‌ను కిలోమీటరు 30.450 నుంచి 37.600 వరకు సుమారు 6.500 కిలోమీటర్ల మేర డ్రెడ్జింగ్ చేయడానికి రూ.26.50 కోట్ల పరిపాలనా అనుమతిని మంజూరు చేసింది. జలవనరుల శాఖ (ప్రాజెక్ట్స్II) జారీ చేసిన జీఓ ఆర్టీ నెం.59 ద్వారా ఈ ఆమోదం లభించింది. ప్రభుత్వ అనుమతితో పర్చూరు,బాపట్ల, చీరాల మూడు నియోజకవర్గాల పరిధిలో 75 వేల ఎకరాలకు ముంపు సమస్య తీరనుంది. దీర్ఘకాలంగా సిల్ట్ పేరుకుపోవడంతో డ్రెయిన్‌లో నీటి ప్రవాహం మందగించి వరద ముప్పు పెరిగింది. ఫలితంగా పంట పొలాలు నీట మునిగి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతిపాదిత డ్రెడ్జింగ్ పనులు పూర్తయితే నీటి ప్రవాహ సామర్థ్యం గణనీయంగా పెరిగి వరద ఉధృతి తగ్గనుంది. సుమారు 75 వేల ఎకరాలకు ముంపు ముప్పు తగ్గి, చిన్నగంజాం, పర్చూరు, మార్టూరు,యద్దనపూడి, ఇంకొల్లు ,కారంచేడు, చీరాల, వేటపాలెం, బాపట్ల మండలాల పరిధిలో పంట పొలాలకు రక్షణ కవచంగా నిలవనుంది. మొత్తం 7.500 కిలోమీటర్ల మేర ఆధునికీకరణ పనులు చేపట్టే దిశగా చర్యలు ప్రారంభమైనట్లు అధికారులు తెలిపారు. ఈ నిధుల మంజూరులో పర్చూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషి కీలకమని అధికార వర్గాలు పేర్కొన్నాయి. డెల్టా ప్రాంతంలో కాల్వల పునరుద్ధరణ, డ్రెయిన్‌ల శుద్ధీకరణ పనులు దశలవారీగా చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను ప్రారంభించిన మద్దులూరి

చీరాల మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం కొత్తపేట ప్రసాద్ నగర్‌లో, ప్రసాద్ నగర్ యూత్,యెనుముల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి కబడ్డీ టోర్నమెంట్ పోటీలను చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మద్దులూరి గౌరీ అమర్నాథ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న నిర్వాహకులను గౌరీ అమర్నాథ్ ప్రత్యేకంగా అభినందించారు. క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, పోరాట స్ఫూర్తి పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. క్రీడా మైదానానికి చేరుకున్న గౌరీ అమర్నాథ్



కు గ్రామస్తులు, క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ వేసి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, నిర్వాహకులు, క్రీడాభిమానులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన: కొలసాని రాము



నిజాంపట్నం, మేజర్ న్యూస్: తీర ప్రాంత ప్రజలు త్రాగునీటి వాటర్ ప్లాంట్ ను సద్వినియోగం చేసుకోవాలని రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము అన్నారు. మండలంలోని గరువుపాలెం పంచాయితీ పిల్లల వారి పాలెం లో పాస్టర్ తిమోతి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన కృపా కల్వరి చాపెల్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను గురువారం రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన త్రాగునీటిని గ్రామ ప్రజలకు అందించాలని ఉద్దేశంతో ఈ వాటర్ ప్లాంట్ నిర్మించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలు సద్వినియో పరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అరవ శంకరరావు, టీడీపి సీనియర్ నాయకుడు నల్లపాటి ఎల్లయ్య, పులగం దుర్గ, ఉప్పాల నాంచారయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## రూ .60 లక్షలతో డొంక రోడ్డు నిర్మాణం

చుండూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: చుండూరు మండలం మోదుకూరు రైల్వే గేట్ నుంచి ఆలపాడు డొంక రోడ్డును రూ 60 లక్షలతో మరమ్మతులు చేపట్టినట్లు సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పోకల శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమూరు శాసనసభ్యులు నక్క ఆనంద్ బాబు సహకారంతో డొంక రోడ్డు నిర్మాణాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ రోడ్డు నాధునికరించటంతో రైతుల అవసరాల నిమిత్తం రాకపోకలకు ఆలపాడు మోదుకూరు గ్రామాల మధ్య రాకపోకలకు దూరాన్ని తగ్గించేందుకు ఈ రోడ్డు ఉపయోగపడుతుందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే ఆనందబాబు సహకారంతో డొంక రోడ్లను అభివృద్ధి పరిచేందుకు తన వంతు కృషి చేస్తానని శ్రీనివాసరావు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు సిఫారసు మేరకు చిన్నగంజాం మండలం చింతగుంపల గ్రామానికి చెందిన దారా. పరిమళ మరియు చిన్నగంజాం గ్రామానికి చెందిన షేక్. అమీరున్ లకు అత్యవసర చికిత్స నిమిత్తం ఎల్‌ఓసి ద్వారా ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కు లను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ సిబ్బంది గురువారం క్యాంపు కార్యాలయంలో ఆయా బాధితులకు అందించారు. పరిమలకు 3,69,432 రూపాయల చెక్కును, అమీరున్ కు 49,492 రూపాయల చెక్కును మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంజి వెంకట్రావు చేతుల మీదుగా అందించినట్లు క్యాంపు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని సేవలు మరువలేనివి

కనిగిరి, మేజర్‌న్యూస్: మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతినాయుడు సేవలు మరువ లేనివని టీడీపి నాయకులు పేర్కొన్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో గురువారం మాజీ ఎమ్మెల్యే ఇరిగినేని తిరుపతినాయుడు వర్ధంతి సందర్భంగా పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, టీడీపి నాయకులు షేక్ షరీఫ్, రోషన్ సంధాని, నీలిశెట్టి ఆంజినాయుడు, లక్ష్మయ్య, తిరుపాలు, నజీముద్దీన్, బుల్లా బాలబాబు, మిన్ను, పాతూరు నాగ, కరణం అరుణ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# ఒంగోలులో ఉద్యోగులు, కార్మికులు భారీ ప్రదర్శన

## లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనం, ఉద్యోగ భద్రతపై సంఘ నేతలు డిమాండ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : హక్కులకై కార్మిక లోకం కదం తొక్కారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనం, ఉద్యోగ భద్రతపైఒంగోలు ఆర్టీసీ డిపో నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ ప్రదర్శన ఉద్యోగులు కార్మికులు ప్రదర్శనగా చేపట్టారు. స్థానిక ఒంగోలు డిపో నుండి కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు డిపో నుండి అద్దంకి బస్ స్టాండ్, బాపూజీ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్ సెంటర్, కలెక్టరేట్ వరకు ఉద్యోగులు కార్మికులు ప్రదర్శన చేయడం జరిగింది. అనంతరం సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు సిఐటియు ఒంగోలు కన్వీనర్ టి మహేష్, ఏఐటిసి ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఆర్ మోహన్, ఏఎఫ్ఏఐఎఫ్టి యు జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పోట్ల ప్రయోజనం కోసం కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్ను అమలులోకి తెస్తూ 2025 నవంబర్ 21న విడుదల







చేసింది దీనితో శతాబ్ద కాలంలో కార్మిక వర్గం అవివేష్ గా ప్రాణ త్యాగాలతో సాధించుకొని కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలన్నీ రద్దయి కంటే బానిసలుగా మారుతున్న అట్లాగే కార్మిక చట్టాల్ని అన్నిటిని మార్చేసి లేబర్ కోర్సుగా ఫిక్స్డ్‌రెమెంట్ ఎంప్లాయిస్మెంట్ ప్రవేశ పెట్టరాదని కార్మికులకు కనీస వేతన 26,000 ఇవ్వాలని కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగుల కార్మికులందరూ రెగ్యులర్ చేయాలని స్కీమ్ వర్కర్స్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీసం వేతనాలు ఇవ్వాలని, కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మె జయప్రదంగా జరుగుతుందని, ఈరోజు ఒంగోలు నగరంలో ఉద్యోగుల కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ ప్రదర్శన చేశారని తెలియజేశారు. రైతు సంఘం కిసాన్ కన్వీనర్ చుండు రంగారావు, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు పి హనుమంతరావు, వీరారెడ్డి మాట్లాడుతూ రైతంగం ప్రజలు ప్రయోజనాలు పణంగా పెడుతూ 2025 విద్యుత్ చట్టాన్ని బిల్లును తీసుకొచ్చి మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేకంగా విధానాలు నిరసిస్తుందని, పండించిన పంటకు గట్టిపడ్డారు కల్పించడం లేదని రైతులు నిరంతరం పోరాటాలకు చేస్తున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తెలియజేశారు . వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు ,ఆర్ వెంకట్రావు, లలిత కుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాలను వివిజి రామ్ చట్టాన్ని తీసుకొచ్చి వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడిచే పద్ధతిలో ఈరోజు కేంద్రంలో బిజెపి ఎవరు ఇస్తా ఉంది ఒకవైపు ఉపాధి లేక ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉంటే కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీకి మొండి చేసి చూపించడం మరో వైపు పని దినాలు తగ్గించటం అట్లాగే మహాత్మా గాంధీ ఉపాధి చట్టాన్ని పేర్లు మార్చడం మతోన్మాద విధానాల్లో ఈరోజు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎవరి ఇష్టం ఉందని తెలియజేశారు వామపక్ష పార్టీలు సమ్మెకు మద్దతుగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్కె మాబు మాట్లాడుతూ దేశ ప్రజల ప్రయోజనాలకు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం విద్యుత్తు, ,బ్యాంకులు ఇన్సూరెన్స్, టెలికం, పోర్టులు తదితర ప్రభుత్వ రంగం సంస్థలన్నీ ప్రైవేటు కార్పొరేట్ కంపెనీలు ప్రవేటీకరణ వలన కార్మికులకు ప్రయోజనపై మరింత భారం పడుతుంది. యూనియన్ నాయకులు చీకటిశ్రీనివాసరావు శ్రీనివాసరావు, మహిళా సంఘం నాయకులు పద్మ ,జి ఆదిలక్ష్మి విద్యార్థి యువజన సంఘం నాయకులు అజయ్, కుమార్ ,వీరస్వామి ,సురేష్ అనిల్ తదితరులు పాల్గొన్నారు .టి.మహేష్ పాల్గొన్నారు.

## 14, 15 తేదీల్లో ఎంపి మాగుంట పర్యటన



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఈనెల 14, 15 తేదీల్లో జిల్లా పర్యటన వివరాలను కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి గురువారం ప్రకటనలో తెలియజేశారు. 14న ఉదయం 8 గంటలకు నగరంలోని రామ్‌నగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. 10 గంటలకు ప్రకాశం భవనం ఎదురు దామోదరం సంజీవయ్య విగ్రహం వద్ద వర్ధంతిలో పాల్గొంటారు. 10.30కి శింగరాయకొండ మండలంలోని పాకాల వద్ద బీచ్ ఫెస్టివల్‌లో పాల్గొంటారు. మధ్యాహ్నం 2 గంటలకు ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 15న ఉదయం 7.30 గంటలకు కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. 8 గంటలకు సంతపేటలోని శ్రీషిరిడి సాయిబాబా మందిరం వద్దనున్న శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామివారి దేవాలయంలో మహాశివరాత్రి పూజలో పాల్గొంటారు. 8.30కి ఒంగోలులో కొండమీదనున్న శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో జరుగు మహాశివరాత్రి పూజలో పాల్గొంటారు. 9.30కి పొదిలిలో శ్రీపార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పూజలో పాల్గొంటారు. 10.30 గంటలకు కనిగిరి మండలం నందనమారెళ్ళలో శ్రీబాలార్క కోటేశ్వరి సహిత బాలకోటేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పూజలో పాల్గొంటారు. 12 గంటలకు సి.ఎస్.పురం మండలం భైరవకోనలోని శ్రీభైరవేశ్వరస్వామి దేవాలయంలో జరుగు మహాశివరాత్రి పూజలో పాల్గొంటారు. 2.30కి సి.ఎస్.పురం మండలం మిట్టపాలెంలోని శ్రీనారాయణస్వామివారి దేవాలయంలో జరుగు మహాశివరాత్రి పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. 6 గంటలకు టంగుటూరులో శ్రీఅంగాళ పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో మహాశివరాత్రి పూజలో పాల్గొంటారు. సాయంత్రం 7 ఒంగోలులో మాగుంట కార్యాలయంలో కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

## అందుబాటులోకి డ్రోన్, యంత్ర పరికరాలు బుకింగ్ సదుపాయం

పర్చూరు, మేజర్‌న్యూస్: రైతులు తమ పంట పొలాల్లో ఎరువులు పురుగుమందులు పిచికారికి డ్రోన్లను ఉపయోగించుకోవచ్చు అని పర్చూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రవీణ మాట్లాడుతూ. డ్రోన్లను బాడుగకు ఉపయోగించుకునే విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రైతులకు అందుబాటు లోకి తీసుకురావడం జరిగిందని మనం ఎక్కడైనా వెళ్లాలి అంటే క్యాబ్ ఏ విధంగా బుక్ చేసుకొని వెళ్తామో, అదేవిధంగా రైతులు యూబరైజేషన్ యాప్ ను ఉపయోగించి డ్రోన్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దీనివలన రైతులకు కూలీల ఖర్చు తగ్గడమే కాక సమయం కూడా ఆదా అవుతుందని, రైతులు ఆండ్రాయిడ్ ఫోన్లో ఆంధ్ర ప్రదేశ్ అగ్రికల్చర్ మేనేజ్మెంట్ సిస్టం అనే యాప్ ని డౌన్లోడ్ చేసుకున్నట్లయితే రైతులే స్వయంగా పంట నమోదు చేసుకోవటంతో పాటు అందులో ఉన్న యూబరైజేషన్ మాడ్యూల్ ద్వారా రైతులకు అవసరమైన ట్రాక్టర్లు,హార్వెస్టర్లు, బేలర్‌లు త్రెషర్‌లు కూడా అవసరం మేరకు బుక్ చేసుకోవచ్చని రైతులు కూడా వ్యవసాయంలో వస్తున్న సాంకేతికను అందిపుచ్చుకొని సేద్యాన్ని సులభతరం చేసుకోవాలని కోరారు.

# తాగునీటి చెరువుల అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలి

## బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

సూర్యప్రతినిధి, బాపట్ల

డిఎంఎఫ్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ఇంజినీరింగ్ అధికారులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. డిఎంఎఫ్ నిధుల వినియోగంపై వివిధ శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు డిఎంఎఫ్ నిధులను వినియోగించాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో రూ.54.80 కోట్లు డి ఎం ఎస్ నిధులు ఉండగా, 42 అభివృద్ధి పనులకు అధికారికంగా ఆమోదం లభించిందన్నారు. ఇప్పటివరకు రూ.6.62 కోట్లతో 11 పనులు పూర్తి చేశామన్నారు. మిగిలిన 31 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రూ.3.54 కోట్లతో ఐదు, చీరాల నియోజకవర్గంలో రూ. 18.16 కోట్లతో ఏడు, పర్చూరు నియోజకవర్గంలో రూ.4.92 కోట్లతో ఐదు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రేపల్లె నియోజకవర్గంలో రూ.11.55 కోట్లతో 11 అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు. వేమూరు నియోజకవర్గంలో రూ. 3.22 కోట్లతో ఒకటి చేపట్టామన్నారు. తాగునీటి చెరువుల అభివృద్ధి పనులు త్వరగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. రేపల్లె నియోజకవర్గం నాలుగు మండలా ల్లోని చెరువులకు రూ.3.65 కోట్లు మంజూరయ్యాయని, ఆ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆ మండలాలలో రూ.4.15 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. చిన్నగంజాం మండలం కొత్తగొల్ల పాలెంలో రూ.25 లక్షలతో తాగునీటి పైప్ లైన్లు మార్చిలోగా పూర్తి చేయాలన్నారు. వేమూరు బుత్తుమల్లి గ్రామం, భట్టిప్రోలు మండలం సూరేపల్లి, తాతావారిపాలెం, వరికుంట పాలెం, కన్నెగంటివారి పాలెంలో రూ.3.22 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. చిన్నగంజాం మండలం పెద గంజాంలో రూ.రెండు కోట్లతో రహదారులు, కొత్తగొల్లపాలెంలో రూ.1.15 కోట్లతో రహదారులు నిర్మిస్తున్నట్లు చెప్పారు. వెదుళ్ళపల్లి–ఈపురు పాలెం రహదారిపై బ్రిడ్జి నిర్మాణా నికి రూ.4.77 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. నిర్మా ణానికి వేసే పునాదిపై భూమి పరీక్షలు జరుగుతుండగా, త్వరలోనే పనులు చేపట్టాలన్నారు. మిగిలిన పనులన్నీ త్వరగా టెండర్లు పూర్తిచేసి, పనుల ప్రారంభించాలన్నారు. ఈ సమావేశంలో భూగర్భ గనులశాఖ అధికారి ఫణి కుమార్, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ అనంతరాజు, సి పి డి సి ఎల్ ఎస్ఈ ఆంజనేయులు, పి ఆర్ డిఈ రాజన్ బాబు, ఆర్అండ్‌బి డిఈ నళిని అధికారులు, పాల్గొన్నారు.





## భక్తిశ్రద్ధలతో సత్యసాయిబాబా దివ్యజ్యోతి యాత్ర

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: సత్యసాయి బాబా 100వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతిముర్ము పుట్టపర్తిలో జ్యోతిని వెలిగించిన జ్యోతి భారతదేశం పర్యటనలో భాగంగా గురువారం ఉదయం పది గంటలకు ఒంగోలు మంగమూరు రోడ్డు జడ్పీకాలనీలో సత్యసాయిబాబా మందిరంలో చేరుకుంది. ఈ సందర్భంగా సత్య సాయి బాబా భక్తులు విద్యా ర్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ముందుగా సత్యసాయి సేవా సమితి సభ్యులు, జిల్లా అధ్యక్షులు టి రామిరెడ్డి కన్వీనర్ కోడెల శ్రీనివాస రావు సిద్ధ వెంకట సాయిబాబు పి.చంద్రశేఖర్‌రెడ్డి, ప్రసాద్, పి.సాయికృష్ణ, కృష్ణగీత, రాజేశ్వరి, పుష్పలత, బాల పద్మావతి, విద్యార్థులు పాల్గొని మూల విరాట్‌కు హారతులు, పూజలు నిర్వహించారు. అనంతరం జ్యోతి తొ ర్యాలీగా బయలు దేరి నెల్లూరు జిల్లా సత్య సాయి బాబా మందిర నిర్వాహకులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు మధ్యాహ్నం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సత్య సాయి బాబా సేవ సమితి కన్వీనర్ కోడెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

## లోకేష్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో గురువారం తెలుగు యువత ఆధ్వర్యంలో విద్యార్థులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో మిగిలిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రూ.1200 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం విడుదల చేసినందుకు మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థులు ప్లై కార్డులతో ర్యాలీ నిర్వహించి, “థాంక్యూ లోకేష్” అన్న అని నినాదాలు చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మరియు విద్యార్థులు నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.టీడీపీ విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా ఇవ్వబడలేదని, అయితే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయించినందుకు విద్యార్థులు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ యువనాయకులు గౌరీ అమర్నాథ్,ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మీంచాల సాంబశివరావు, టీఎన్ ఎస్ ఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు శరత్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం

◆ **వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధార్థ**





బాపట్ల, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ వారిని ఆరోగ్యం వంతులుగా తీర్చిదిద్దుతున్నామని బాపట్ల ఏరియా వైద్యశాల సూపర్నెంట్ డాక్టర్ సిద్ధార్థ అన్నారు. గురువారం ఏరియా వైద్యశాలలో సిబ్బంది పనితీరు, ఎక్సరే, స్కానింగ్, రక్త పరీక్షలు, మందులు పంపిణీ చేసే గది, ఎమర్జెన్సీ వార్డ్, సాధారణ వార్డులు క్షుణంగా పరిశీలించి వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి సిబ్బంది పనితీరు రోగులతో ప్రవర్తిస్తున్న విధివిధానాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం వైద్యశా లలో ఓపి శాతం పెరిగిందని చాలామంది ప్రజలు ప్రభుత్వ వైద్యశాలలో వైద్యులను సంప్రదించి వైద్యశాలలో అందించే నాణ్యమైన మందులను వాడుతూ రోగులు వారి ఆరోగ్యాన్ని కాపాడుకుం టున్నారన్నారు.

**సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించాలి**

ఏరియా వైద్యశాలకు వచ్చే రోగులకు వైద్యశాలలో ఏమైనా సమస్యలు ఎదురైతే నేరుగా తనను కలిసి సమస్యను తెలపాలని ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణమే సమస్యను పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు. వైద్యశాలలో 21 మంది నిపుణులైన వైద్యులు ఉన్నారని ఒక్కొక్క ఆరోగ్య సమస్యకు ఆ వైద్యులు సమస్యను బట్టి రోగానికి వైద్యం అందించడంతో పాటు నాణ్యమైన మందులు ఇచ్చి నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే బాధ్యత తమపై ఉందన్నారు. 21 డాక్టర్ల పర్యవేక్షణలో 89 మంది నర్సుల బాధ్యతతో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు.

**రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సిబ్బందిపై చర్యలు**

పొట్టి శ్రీరాములు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులు, ఓపి విధానంలో వచ్చే రోగుల పట్ల వైద్య సిబ్బంది నిర్లక్ష్యం చూపించి వారికి సరైన సమాధానం చెప్పకుండా వ్యవహరిస్తే వారిపై విచారణ చేసి నిర్లక్ష్యం వహించినట్లు రుజువైతే వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రోగుల పట్ల సిబ్బంది ఓపికతో ఉంటూ సరైన సమాధానం చెప్పి ఆరోగ్యం వంతులుగా చేయాలని సూచనలు చేశారు.

## బీసీల మహాగర్జన సభను విజయవంతం చేయండి: మిరియం



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 22వ తేదీ గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో బీసీ మహాగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 79 ఏళ్లుగా రాజ్యాధి కారానికి దూరంగా ఉన్న బీసీలను చైతన్య పరుస్తూ బీసీలకు చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కొనసాగించాలని, బీసీ రక్షణ చట్టం వెంటనే ఏర్పాటు చేయాలని, బీసీ సమస్యలపై సుదీర్ఘ పోరాటానికి మొదటి అడుగుగా ఈ బహిరంగ సభ జరుగుతుందని, బీసీల ఆత్మగౌరవం కొరకు బీసీ ఉద్యమమహానుభావుల ప్రాంగణంలో లక్షలాది మంది బీసీలతో బహిరంగ సభ ద్వారా పార్టీలకు అతీతంగా బీసీల ఐక్యమత్యం చాటా లని బీసీలందరూ కదంతొక్కాలని శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. 2029 ఎన్నికల్లో బీసీలు స్వతంత్రంగా రామచంద్ర యాదవ్ నాయకత్వంలో రాజ్యాధికారంలోకి రావ డానికి నడుం బిగించాలని తెలిపారు.




## లోకేష్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు

చీరాల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా చీరాలలో గురువారం తెలుగు యువత ఆధ్వర్యంలో విద్యార్థులు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో మిగిలిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను రూ.1200 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం విడుదల చేసినందుకు మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ప్లే కార్డులతో ర్యాలీ నిర్వహించి, "థాంక్యూ లోకేష్" అన్న అని నినాదాలు చేశారు. విద్యార్థి సంఘాల నాయకులు మరియు విద్యార్థులు నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. టీడీపీ విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ, గత ఐదేళ్ల జగన్ పాలనలో ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా ఇవ్వబడలేదని, అయితే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయించినందుకు విద్యార్థులు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ యువనాయకులు గౌరీ అమర్నాథ్, ఏఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ ఛైర్మన్ మీంచాల సాంబశివరావు, టీఎన్ ఎస్ ఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షుడు శరత్, మరియు వివిధ హోదాల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీకటి చట్టాలకు వ్యతిరేకంగా భారీ నిరసన ర్యాలీ



బాపట్ల, మేజర్‌న్యూస్: ఏ ఐ టి యు సి. సి ఐ టి యు.ఐ, ఎఫ్ టి యు, ఐ ఎన్ టి యు సి కార్మికు ల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన బిజెపి ప్రభుత్వం చేసిన నల్ల లేబర్ చట్టాలను వ్యతిరేకిస్తూ గురువారం భారీ నిరసన ర్యాలీ చేపట్టారు ఈ నిరసన ర్యాలీకి మద్దతు తెలిపినసి పి ఎం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తన్నీరు సింగరకొండయ్య కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దోనేపూడి రవి, భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు అనంతరం వినయ్ రాజు మాట్లాడు తూకేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కార్మికుల ప్రాథమిక హక్కులను బలహీనపరుస్తున్నాయని భీమ్ ఆర్మీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కొచ్చర్ల వినయ్ రాజు అన్నారు. ఈ కోడ్స్ ద్వారా ఉద్యోగ భద్రత తగ్గిపోవడం, కాంట్రాక్ట్ విధానం పెరగడం, సమ్మె హక్కుపై పరిమితులు విధించడం వంటి అంశాలు కార్మికులకు నష్టం కలిగిస్తాయని విమర్శలు ఉన్నాయి. కార్మికులకు సమాన వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలంటే ఈ లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, కార్మికులకు అనుకూలమైన చట్టాలు అమలు చేయాలి. కార్మిక హక్కులు రాజ్యాంగ పరిరక్షణలో భాగం కావడంతో ప్రభుత్వం వాటిని గౌరవించాలి

## అశ్వవాహనంపై స్వామివార్ల గ్రామోత్సవం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు మూడవరోజు బుధవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత మహావిష్ణువు శ్రీనారాయణ స్వామివార్లను అశ్వవాహ నంపై గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం మహాగణపతి కూష్మండ అరుణ మహాసౌర హోమపూజలు నిర్వహించి అనంతరం లఘుపూర్ణాహుతి నిర్వహించి మహానైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన అశ్వ వాహనం మీద శ్రీదేవి భూదేవి సమేత శ్రీమహావిష్ణువు శ్రీనారాయణ స్వామిని నెలకొల్పి దేవస్థానం ఈఓ శ్రీ గిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ఉభయదాతలు కనిగిరి మండలం గురవాజీపేట వాస్తవ్యులు గంగవరపు వెంకటనరసారెడ్డి రోశమ్మగార్ల కుమారులు మరియు కుటుంబసభ్యులచే ప్రత్యేక పూజలు చేసి అనంతరం మేళతాళాలు, బాణసంచా పేలుళ్ల మధ్య వైభవంగా మిట్టపాలెం, కోవిలంపాడు గ్రామాల్లో స్వామివార్ల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్



బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకంలో భాగంగా రెండవ రోజు గురువారం కొత్తపాలెం చెరుకూరు గ్రామాలలో ఉన్నటువంటి సచివాలయ ప్రైమరీ హై స్కూల్ ఆసుపత్రి రైతు సేవా కేంద్రం గ్రామ ప్రధాన కుడళ్ళ పరి సర ప్రాంతాన్ని స్వచ్ఛభారత్ కార్యక్ర మం ఏర్పా టు చేయటం జరిగినది ఈ కార్యక్ర మంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు పిచ్చి మొక్కలు కాగిత వ్యర్థాలను తొలగించి క్లీన్ చేశారు. గ్రామ ప్రజ లకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పిం చారు. చెరుకూరు ఏకేఎంఆర్ హై స్కూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గల 8 9 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యవ సాయ అనుబంధ కోర్సులపై అవగాహన కల్పించడం కూడా జరిగినది కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ ఎన్ అశోక్ కుమార్ డాక్టర్ డి విజయకుమార్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఏడు జిల్లాల సమావేశం జయప్రదం చేయాలి: తాండ్ర

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈ నెల 14 వ తేదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం లో భాగమైన కోనసీమ ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్, అమలాపురం ఆధ్వర్యంలో సూర్యనగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఉన్న మాజీ సైనికుల కార్యాలయం ఆవరణలో తూర్పు డివిజన్ లో కోనసీమ మాజీ సైనికుల,కుటుంబ సభ్యుల, వీర మహిళల సమస్యల పై సంక్షేమ పథకాలకు సంబంధించిన వివిధ రకాల అంశాలపై డివిజనల్ స్థాయి సమావేశం నిర్వహించబడును అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. అమలాపురంలో జరుగు ఈ యొక్క సమావేశానికి తూర్పు డివిజన్ లో ఉన్న ఏడు జిల్లాల మాజీ సైనిక సంఘాల నాయకులు, మాజీ సైనికులు అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నాయకులతో పాటు రాష్ట్ర కమిటీ నాయకులు ప్రముఖులు పాల్గొంటారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, రుక్మదరరావు మరియు ఉమ్మారెడ్డి కృష్ణలు పాల్గొన్నారు.



## చెన్నుపాటికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు చెన్నుపాటి హైమావతి భర్త చెన్నుపాటి తిరుపతయ్య గత రాత్రి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపీ కృష్ణ, రాష్ట్ర నాటక కళాపరిషత్ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మహిళా కార్యదర్శి పల్లం సరోజినీ, తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా కార్యదర్శి కూచిపూడి ఝాన్సీ రాణి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, పళ్ళం జీవన్, బాపట్ల ఒకటోవార్డు అధ్యక్షులు సోమల ప్రసాద్, కూచిపూడి జాషువా, నూతలపాటి రామాదేవి, కుర్రా ధనేంద్ర, బాపట్ల పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి షేక్ నజ్మా, మరియు కూటమి నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.లి



## మార్టూరులో బంద్ ప్రశాంతం

మార్టూరు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా గురువారం నిర్వహించిన సమ్మె మార్టూరులో ప్రశాంతంగా జరిగింది. సిఐటియు మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొన్నారు. మార్టూరు, యద్దనపూడి మండలాలకు చెందిన సుమారు 200 మంది అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు స్థానిక ప్రభుత్వాసుపత్రి నుండి కొణిదెన సెంటర్, స్టేట్ బ్యాంక్ సెంటర్ల మీదుగా మండల కార్యాలయాల వద్దకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, స్టీల్ వర్కర్స్ కు కనీస వేతనం 26,000 రూపాయలు ఇవ్వాలని, విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని, రైతులకు పంటల గిట్టుబాటు ధరలు కల్పించాలని, అవుట్ సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే తదితర సమస్యల గురించి మాట్లాడారు. అంగన్వాడి యూనియన్ నాయకులు రాణి, శ్యామల, రమ, జ్యోత్స్, సుభాషిణి, సిఐటియు రైతు సంఘం నాయకులు బత్తుల హనుమంతరావు, వీరవల్లి కృష్ణమూర్తి, వై.రాంబాబు, బి. సూరిబాబు, గోనుగుంట్ల మోహన్ రావు, దారా బాబు, నాగరాజు, గఫూర్, నారాయణరెడ్డి, శేషాద్రి, మార్టూరు యద్దనపూడి మండలాలకు చెందిన అంగన్వాడి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల


# 'కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టాలి'

బాపట్ల మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం దేశ వ్యాప్తంగా వివిధ కార్మిక, కర్షక సంఘాల పిలుపు మేరకు జరగనున్న సార్వత్రిక సమ్మెకు బాపట్ల జిల్లాల్లో కార్మిక, రైతు సంఘులు మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి కార్మికుల పెద్ద సంఖ్యలో నినాదాలు చేస్తూ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులంతా సమ్మెలో పాల్గొనేందుకు .సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్ టియుతో పాటు వివిధ కార్మిక సంఘాలు, రైతు, కౌలు రైతు సంఘాలు ఈ సమ్మెలో పాల్గొనున్నాయి. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కే ధనలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్‌ను అమలులోకి తేవడాన్ని కార్మిక సంఘులు తీవ్రంగా




వ్యతిరేకిస్తున్నాయి, పనిగంటలు 8 నుంచి 12 గంటల వరకు పెంచేందుకు అవకాశాలు కల్పించడం, ఉద్యోగ భద్రత లేకపో వడం, కార్మికులకు అన్యాయం జరిగినా ప్రశ్నించ కూడదన్న ధోరణిలో రూపొందించిన చట్టాలను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని, ప్రభుత్వ సంస్థల్లో విదేశీ పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని, బ్యాంకుల లో తాత్కాలిక నియామకాలు ఆపి శాశ్వత నియామకాలు చేపట్టాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశారు, వ్యవసాయ కార్మికులకు ఎంతో మేలు చేస్తున్న మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని విబిజి రాంజీగా పేరు మార్పుచేసి కేంద్ర ప్రభుత్వం నిధుల వాటా తగ్గించి కార్మికుల ఉపాధిని దెబ్బతీయడాన్ని రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నాయి. ఈ సమ్మెలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు వ్యవసాయ కార్మికులు, స్కీం వర్కరు, బ్యాంకులు, ఎల్ఐసి,ఆర్టీసీ, మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం టైం స్కేల్ కార్మికులు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు మున్సిపల్ స్కూల్ స్వీపర్లు,అంగన్వాడి,ఆశ, ఆటో,పారిశుద్ధ్య, ముఠా, మొదలగు కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని మెడలు వంచి హక్కులను సాధించుకునే వరకు పోరాటాలు సాగిస్తామని అన్నారు.



## నిశ్చితార్ధ వేడుకల్లో కదిరి పార్ధసారధి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: గురువారం పామూరు అనిల్ గార్డెన్స్ నందు జరిగిన మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన పంచాయతీ ప్రముఖులు షేక్ బుజ్జి(సర్పంచ్)సోదరుడు షేక్ పాచ్చామియా కుమారుడు షమీర్ నిశ్చితార్ధ వేడుకల్లో మండలంలోని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీడకరస్పాండెంట్ కదిరిపార్ధసారధి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కదిరి పార్ధసారధి వెంట యం.నారాయణరెడ్డి, షేక్ బుజ్జి, నున్ననారాయణ, షేక్ నాయబ్ రసూల్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.



## శివాలయంలో మహా అన్నదానం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో గురువారం శివమాలధారణ స్వాములు భిక్షాటన సందర్భంగా మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి అదేవిధంగా శివలింగ పీఠం నందు ప్రత్యేక పూజలు చేసి అనంతరం మహానైవేద్యం సమర్పించి తదుపరి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్ పురం,పరిసర గ్రామాల ప్రజలు భారీగా పాల్గొన్నారు.




## ఇంజనీరింగ్ కళాశాలలో హెల్త్ అండ్ వెల్నెస్ క్యాంప్

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు "హెల్త్ అండ్ వెల్నెస్ క్యాంప్"ను హెర్బల్ లైఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక జీవన శైలిలో పెరుగుతున్న ఒత్తిడి, అసమతుల ఆహార అలవాట్లు, వ్యాయామం లోపం వల్ల ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయి. ఇలాంటి సందర్భంలో ఈ క్యాంప్ ఆరోగ్య పరిరక్షణ మార్గాలపై స్పష్టమైన అవగాహన కల్పిస్తుందని అని తెలిపారు. హెర్బల్ లైఫ్ ఇండియా న్యూట్రి షానిస్ట్ డాక్టర్ టి.నందిత గారు మాట్లాడుతూ సాధారణ ఆరోగ్య పరీక్షలు చేసి , మానసిక ఆరోగ్యంపై కౌన్సెలింగ్ వంటి సేవలను ఉచితంగా అందిస్తామని తెలియజేశారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్య పరీక్షలతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమమునకు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉన్న బాలికకు అండగా ప్రభుత్వం



అద్దంకి, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న ఒక చిన్నారికి వైద్య సహాయం అందించడంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తన ఉదారతను చాటుకున్నారు. మంత్రి చొరవతో కేవలం రెండు రోజుల వ్యవధిలోనే బాధిత కుటుంబానికి ప్రభుత్వ ధృవీకరణ పత్రం అందింది. రెండు రోజుల క్రితం మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మణికేశ్వరం గ్రామంలో పర్యటించారు. ఆ సమయంలో గ్రామ తెదేపా నేత షేక్ కరిముల్లా గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన అల్లడి ఏడుకొండలు కుమార్తె అల్లడి ప్రణతి సునైన ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాలిక శారీరక పెరుగుదల లోపంతో బాధపడుతోం దని, మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స అవసరమని వివరించారు. ఆ బాలికకు రేషన్ కార్డులో పేరు లేకపోవడం వల్ల ఆరోగ్యశ్రీ వంటి ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ తక్షణమే స్పందించారు. అక్కడికక్కడే అద్దంకి తహశీల్దార్‌ను బాలికకు వైద్య చికిత్స కోసం అవసరమైన ధృవీకరణ పత్రాలను వెంటనే జారీ చేయాలని ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు అద్దంకి తహశీల్దార్ శ్రీ చరణ్ సంబంధిత పత్రాన్ని సిద్ధం చేసి గురువారం బాలిక తండ్రి ఏడుకొండలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నేతలు షేక్ కరిముల్లా, బడావలి, బలరామిరెడ్డి, పాంటింగ్ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలి



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఇండేల లక్ష్మి రెడ్డి అన్నారు. గురువారం చిన్నగంజాం మండలం ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ హాలులో జిల్లా అధికారులు, రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం నాణ్యమైనబియ్యాన్ని అంగన్వాడీ కేంద్రాలకు, పాఠశాలలకు అందిస్తుందని ఆయన తెలిపారు. ఫోర్టిఫైడ్ బియ్యాన్ని విద్యార్థులకు బాలింతలకు అందజేస్తుందని, ఈ బియ్యంలో ఆరోగ్యకరమైన విటమిన్స్, ఐరన్, ఫోలిక్ యాసిడ్ లభిస్తాయని, గంజి వంచకుండా అన్నం వండాలి అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు చేశారు. జీవో నెంబర్ 8 ప్రకారం మెనూను సక్రమంగా పాటించాలని అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించారు. అనంతరం రాజు బంగారుపాలెం జడ్పీహెచ్ స్కూలును సందర్శించి మధ్యాహ్న భోజన పథకం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించగా నిర్వహణ సరిగా లేదని కోడిగుడ్లలో వ్యత్యాసాలు ఉన్నాయని, 60 గుడ్లు అధికంగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హెడ్మాస్టర్ కు షోకా జ్ నోటీస్ ఇవ్వవలసినదిగా జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు, జిల్లాసివిల్ సప్లయర్స్ అధికారి లక్ష్మి,తూనికలు కొలతల అధికారులు రాందాస్, నాగేశ్వరరావు, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ పి. ప్రవీణ్ కుమార్, ఎం ఈ ఓ అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు బాదంపాలు పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్ : జీవికేసి స్వామి దయానంద సేవాశ్రమంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు వేటపాలెం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మరియు రామన్నపేట పంచాయతీ వార్డ్ సభ్యులు వుటుకూరి కోటి స్వామి గుప్త ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. విద్యార్థుల ఆరోగ్యాభివృద్ధి మరియు మానసిక ఉల్లాసం కోసం అల్పాహారంగా బాదంపాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వుటుకూరి కోటి స్వామి గుప్త మాట్లాడుతూ, విద్యార్థులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. బాదంపాలు స్వీకరించిన ఆశ్రమ విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ, స్వామి దయానంద ఆశీస్సులు అందరికీ కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ప్రత్తి వెంకట సుబ్బారావు, సేవకు సుబ్రహ్మణ్యం , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## వైయస్సార్ విగ్రహం శంకుస్థాపన చేసిన చోటే విగ్రహం పెట్టాలి

బాపట్ల, మేజర్‌న్యూస్ : గతంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కర్లపాలెం వైపు హైవే రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసేందుకు, వైయస్సార్సీపి మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి శంకుస్థాపన చేశారని శంకుస్థాపన చేసిన చోటే విగ్రహాన్ని ప్రతిష్టించాలని వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం అధ్యక్షులు సంచార జాతుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చల్లా రామయ్య డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఈ విషయాన్ని పక్కన పెట్టిందని, రాజకీయాలు పక్కన పెట్టి మహనీయుల విగ్రహాలు పట్టణంలో పున్న ప్రతిష్టించినట్లే ఇక్కడ కూడా వైయస్సార్ విగ్రహాన్ని ప్రతిష్టించాలని చల్లారామయ్య డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి క్రిస్టియన్ మైనార్టీ బోడ జాన్, సీనియర్ నాయకులు డి పాల్ , ఆవుల గోపిరెడ్డి, బి సోమయ్య డి సంజీవులు బి గోపి తత్తర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ వైయస్ కృష్ణమూర్తి చిరస్మరణీయులు

బాపట్ల, మేజర్‌న్యూస్: డాక్టర్ కృష్ణమూర్తి 8వ వర్ధంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు బెటర్ సొసైటీ అధ్యక్షులు పి సి సాయిబాబు మాట్లాడుతూ విద్య, వైద్య రంగాల్లో బాపట్లకు విశేషమైన సేవలందించిన డాక్టర్ వై యస్ కృష్ణమూర్తి చిరస్మరణీ యులు. పట్టణ వాసులకు ఉన్నత విద్యను అందించిన ఘనత ఆయనదే. బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆయన చేసిన కృషి అనితర సాధ్యం. బాపట్ల ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దడం లో ఆయన క్రియాశీల కమైన పాత్రను పోషించారు. వైద్యుడిగా నాలుగు దశాబ్దాల పాటు ఎందరికో వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సి పల్ డబ్ల్యూ జి కే.మూర్తి, ఫోరం కార్యదర్శి డా పిసి సాయిబాబు, చిత్రకారుడు జీవి,న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: సిఐ సూర్యనారాయణ

సూర్యప్రతినిధి, బాపట్ల

సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా లింకును క్లిక్ చేసే ముందు దాని విశ్వసనీయతను సరిచూసుకోవాలని సైబర్ సెల్ సీఐ వి.సూర్యనారాయణ విద్యార్థులకు తెలిపారు. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు జిల్లా సైబర్ సెల్ సీఐ వి. సూర్యనారాయణ, వారి సిబ్బంది గురువారం బాపట్ల ఫుడ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రస్తుత కాలంలో సాంకేతికతతో పాటు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, తద్వారా తమను, తమ చుట్టూ ఉన్న సమాజాన్ని రక్షించుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న వివిధ రకాల మోసపూరిత పద్ధతు



లపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్న 'డిజిటల్ అరెస్ట్' మోసాలు, ప్రభుత్వ పథకాల పేరుతో వచ్చే 'గవర్నమెంట్ స్కీమ్ స్కామ్స్' గురించి అవగాహన కల్పించారు. అలాగే, నిరుద్యోగులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న 'పార్ట్ టైమ్ జాబ్, టాస్క్ బేస్డ్ స్కామ్స్', అధిక లాభాల పేరుతో ఆశ చూపే 'ఇన్వెస్ట్‌మెంట్ ట్రేడింగ్ స్టాక్ టిప్స్' మోసాలు ప్రమాదకరమైన 'ఏపీకే ఫైల్స్' ద్వారా మొబైల్ డేటాను దొంగిలించే విధానాలపై విద్యార్థులకు వివరించి, అప్రమత్తంగా ఎలా వ్యవహరించాలో సూచించారు. సందేహాస్పదమైన కాల్స్, గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లు, వెబ్ లింకులు, అనధికారిక యాప్‌ల పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలని సీఐ విద్యార్థులకు సూచించారు. ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని లేదా www.cybercrime.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, జిల్లా సైబర్ సెల్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యవసాయ కళాశాలలో రైతులకు శిక్షణ

బాపట్ల, మేజర్‌న్యూస్: వ్యవసాయాన్ని వ్యాపకంగా కాకుండా వ్యాపారాత్మకంగా చేస్తేనే రైతాంగం అభివృద్ధి చెందుతుందని తగిన సమయంతో సరైన మోతాదులో హార్మోన్లను ఉపయోగంతో నాణ్యమైన ఉత్పత్తులను సాధించవచ్చు అని ఒకరోజు రైతు శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేషన్ డీన్ డాక్టర్ పి ప్రసునరాణి రైతులను ప్రోత్సహించారు. పంటల శరీర ధర్మ శాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ కె జయలలిత నూతన వ్యవసాయ విధానాలలో హార్మోన్ల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఐ సి ఏ ఆర్ ఎస్ సి ఎస్ పి ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ బి అపర్ణ ఇటువంటి రైతులు శిక్షణ కార్యక్రమాలలో రైతులందరూ పాల్గొని లాభసాటి వ్యవసాయాన్ని కొనసాగించవలసిందిగా హితవు పలికారు పంటల శరీర ధర్మ శాస్త్ర శిక్షణ సిబ్బంది డాక్టర్ జి. విజయ్ కుమార్ డాక్టర్ ఎన్ పవిత్ర డాక్టర్ పి గౌతమ్ మర్రిపూడి పూండ్ల గ్రామ రైతులు మహిళా రైతులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## చందోలు వైద్యశాలలో కాళీ కుర్చీలు దర్శనమిస్తున్న పరిస్థితి

పిట్టలవానిపాలెం మేజర్ న్యూస్:ఆసుపత్రిలో వైద్యులు సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గురువారం మండలంలోని చందోలు గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న పరిస్థితి ఏర్పడింది. ఉదయం 10:00 దాటిన పత్తాలేని సిబ్బంది. చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనేక గ్రామాల నుండి రోగులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. గురువారం గ్రామంలో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు మహిళా పూరి చేతికి తీవ్ర గాయమైన సంఘటన చోటుచేసుకుంది. తోటి కార్మికులు హుటాహుటిగా ఆమెను ఎనిమిది గంటలకు స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైద్యం కోసం ఎదురుచూస్తూ 10:30 వరకు వేచి చూసిన వైద్యులు కాన రాలేదు. గతంలో కూడా ఈ వైద్యశాలలో ఇటువంటి పరిస్థితులే పునరావతమవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి వైద్యుల సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనియెడల మండలంలో వైద్యం ఎండమావిగానే ఉంటుందని ప్రజలు వారి ఆవేదనను తెలియజేశారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేయాల సిఐటియు ర్యాలీ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ,శ్రామిక హక్కులకై హక్కులపై జరుగుతున్న దాడిని త్రిప్పి కొట్టాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చీరాల మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి భారీ ర్యాలీ జరిగినది ఈ ర్యాలీ మున్సిపల్ ఆఫీస్ నుండి బస్టాండు గడియార స్తంభం సెంటర్ కూరగాయల మార్కెట్ ఎంజీసీ మార్కెట్ చివర ముక్కోణం పార్కు వద్ద ముగిసినది ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు నాయకులు ఎం వసంత రావు ఎన్ బాబురావు పి రేఖ ఎల్ఐజిబెత్ ఏఐటి యుసి మేడ వెంకట్రావు మాట్లాడుతూ భారతదేశం ఒక మహా ప్రతిఘటన ఈరోజు చూడబోతుంది అన్నారు కార్మిక వర్గంతో పాటు వ్యవసాయ కార్మిక రైతాంగం మీ సమ్మెలో పాల్గొంటున్నారన్నారు కార్మిక వర్గాన్ని బానిసలుగా చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని లేనిచో తీవ్ర ప్రతిఘటన మోడీ ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుంది అన్నారు. కనీస వేతనం 26,000



అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఆర్పీలను రెగ్యులర్ చేయాలని మోడీ ప్రభుత్వం లేబర్ కోర్సు రద్దు చేయకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం వీధుల్లోకి వస్తారని చెప్పారు ఈ కార్యక్రమానికి ఎన్జీవో మత్స్య కార్మిక సంఘం నాయకులు కే శ్రీనివాసరావు గారు మద్దతు తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయ కులు ఎం వెంకటేశ్వర మ్మ జి ఇమ్మానియేలు ఎన్ రాజు పి ప్రమీల జి సుజీవన బ్రహ్మయ్య పోతురాజు జి సుధాకర్ బోయిని పోతురాజు పి ఖాలిశా పైడయ్య బ్యాంకు ఎల్ఐసి యూనియన్ నాయకులు బ్రహ్మయ్య ఆర్పీఎస్ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల్ని తిప్పికొడదాం

కనిగిరి, మేజర్‌న్యూస్: జాతీయ కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కనిగిరిలో సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున కార్మికులు రైతులు నాయకులు నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సమ్మెకు ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాశింపీరా అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ మండల కార్యదర్శి జీపీ రామారావు డిహెచ్పి యస్ జిల్లా కార్యదర్శి పందిటి మోహన్ మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లును రద్దు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చి పర్మినెంట్ చేయా లని స్కీం వర్కర్ల



సమస్యలు పరిష్కారం చేయా లని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ పవన్ కళ్యాణ్, వి.మీరావలి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు బషీర, రాజ్యం ,ఏఐటియుసి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు షేక్ నాసర్ వలి, ఖాదరవల్లి, కిరణ్, మస్తాన్, రత్తయ్య, కోటయ్య, పవన్, రవి, శేషయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపుకు జెసిని ఆహ్వానించిన ఏలూరి

సూర్యప్రతినిధి, మార్కాపురం

ప్రధాని నరేంద్రమోదీ సేవాస్ఫూర్తితో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో ఈ నెల 14 నుండి 16వ తేదీవరకు శివరాత్రి సందర్భంగా కాలినడకన శ్రీశైలం వెళ్లే శివభక్తులకు లీ ఫార్మా, ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఏర్పాటు చేస్తున్న ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభించాల్సిందిగా కోరుతూ మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులుని ఆయన కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి, ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మార్కాపురంలో ప్రముఖ వైద్యులు



డాక్టర్. చెప్పల్లి కనకదుర్గ, కందుల గౌతం నాగిరెడ్డి తదితర వైద్యులను కూడా కలిసి ఉచిత మెడికల్ క్యాంపునకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఏలూరి తెలిపారు. ప్రతియేటా తన మాతృమూర్తి పేరిట ఏర్పాటు చేసిన ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## 18న టిడిపి పార్టీ విస్తృత స్థాయి సమావేశం




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి పార్టీ నాయకుల విస్తృతస్థాయి సమావేశం ఈనెల 18వ తేదీ జరుగునున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోనిగుంట్ల సాయిబాబా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం గం.6.00లకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణం నందు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు,కార్యకర్తల,అభిమానుల విస్తృత స్థాయి సమావేశము జరుగునున్న దని తెలిపారు.ఈ సమావేశమునకు తెలుగుదేశం పార్టీ, జనసేన,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు విధిగా ప్రతి ఒక్కరు హాజరు కావలసినదిగా సాయిబాబా విజ్ఞప్తి చేశారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశము నందు భట్టిప్రోలు గ్రామములో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరియు గ్రామ పంచాయితీ విషయాలను కార్యకర్తలకు వివరించుట జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.



## కంప్యూటర్ టేబుల్స్ బహుకరణ

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: కార్యాలయ నిర్వహణ సౌకర్యాల పనితీరు మరింత మెరుగు పడాలని సహృదయంతో పల్లపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి రేపల్లె నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము కంప్యూటర్ టేబుల్స్ ను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారిని సిడిపిఓ ఎం.అనసూయ మాట్లాడుతూ కార్యాలయంలో కంప్యూటర్ టేబుల్స్ కొరత సమస్య ఉండటంతో ఆ సమస్య కొలసాని రాము దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. వెంటనే ఆయన స్పందించి తన సొంత నిధులతో కార్యాలయానికి కంప్యూటర్ టేబుల్స్ అందించినందుకు రాముకి కృతజ్ఞతలు తెలిపారు. బివిఎల్ స్వప్న, టిడిపి సీని యర్ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, పులగం దుర్గ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్లాస్టిక్ రహిత చేతి సంచులు పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: చీరాలోని N.R.P.M. హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వాకింగ్ సభ్యుడు తవ్వా రామకృష్ణ పుట్టినరోజు సందర్భంగా గ్రౌండ్‌లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడానికి రూ. 9,000/- విలువగల 100 చేతి సంచులు మరియు బిస్కెట్ ప్యాకెట్లు సభ్యులకు పంపిణీ చేశారు. ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకూడదని, నిత్యావసర వస్తువులు తీసుకురావడానికి ఈ సంచులను ఉపయోగించాలని అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ సూచించారు.కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, గౌడవర్తి సుధాకరరావు, మధుసూదనరావు, నారాయణ, రాముడు, సుబ్బారావు, రామారావు, మురళీకృష్ణ, రమణారావు, పుల్లయ్య నాయుడు, రామబ్రహ్మం, దరియా సాహెబ్, చలపతి తదితర వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న హజ్రత్ కరిముల్లాషావలి ఉరుసు

మార్టూరు, మేజర్ న్యూస్: మార్టూరు గ్రామంలో కొణిదెన రోడ్డులో హజరత్ కరిముల్లా షా వలి 50 ఉరుసు మహోత్సవం ఏప్రిల్ 3వ తారీకు జరుగుతుందని కమిటీ సభ్యులు దర్గా ముజావార్ మస్తాన్ వలి తెలిపారు. ఏప్రిల్ 3వ తారీకు అర్ధరాత్రి నుండి దర్బి ఖాదర్ సాహెబ్, గుర్రం మీద గంధము ఊరేగింపు బయలుదేరుతుందని విద్యుత్ కాంతుల మధ్య గంధ మహోత్సవ కార్యక్రమం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పఠాన్ అజీత్, గల్లిపూడి పెద్దకర్రిముల్లా, ఇస్మాయిల్, నూర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ఎంఎల్ఎస్ పాయింట్‌ను తనిఖీ చేసిన జేసి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి గురువారం చీమకుర్తిలో పర్యటించారు. స్థానిక ఎం.ఎల్.ఎస్ పాయింటులోని సరుకులను పరిశీలించి వాటి నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. ఇక్కడి నుంచి ఐదు మండలాల పరిధిలోని 170 రేషన్‌దుకాణాలకు సరుకులు సరఫరా అవుతాయని అధికారులు ఆమెకు వివరించారు. రికార్డుల నిర్వహణ నిబంధనల మేరకు ఉండాలని, ఈ కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు ఆమె చెప్పారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంట పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ వరలక్ష్మి, స్థానిక అధికారులు ఉన్నారు.

## చిలుకూరుపాడు రైతు సేవ కేంద్రం సందర్శన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోనీ చిలుకూరు పాడు రైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయఅధికారి ఎస్.శ్రీనివాస్‌రావు సందర్శించారు. ఈ గ్రామంలో వ్యవసాయ నాయకులు చేయు ముఖ్యమైన పని అయినా ఈ పంట జరుగు పద్ధతి రైతుల ద్వారా, పొలం పరిశీలించి అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. ఈనెల 20వ తేదీన కనుక ప్రతి రైతు విధిగా చేయించుకోవాలని సలాం సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి రైతు ఆదా నమోనా రైతు యూని గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు చేసుకుని పొందాలన్నారు. పియం కిసాన్, అన్నదాత సుఖీభవ, పిఎం ఫర్ పొందుటకు అర్హత ఉంటుందని మరోసారి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మల కుమారి, మండల వ్యవసాయసహాయకులు అధికారి కాశీవిశ్వనాథ్, శివ నాగబాబు పాల్గొన్నారు.

## విద్యార్థినీలకు ఉచితంగా అద్దాలు పంపిణీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే.పిట్టకుంట కేజీబీవీ పాఠశాలలో బాలికలకు విద్యాలయంలో జాతీయ అందత్వ, దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా 17 మంది అర్హులైన విద్యార్థులకు ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేపట్టినట్టు ప్రాథమిక వైద్యాధికారి పి.కావ్య శ్రీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటిచూపు బాగున్నప్పటి విద్యార్థుల్లో మానసిక ధైర్యం పోటీత్వం మెరుగుపడతాయని మరోసారి గుర్తు చేశారు. అతి ముఖ్యమైన కంటిచూపు పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని మరోసారి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి ఎన్.స్రవంతి, మండల విద్యాశాఖ అధికారి బి.నాగేంద్ర వర్ధన్, సూపర్వైజర్ తిరుపతమ్మ, చంద్రశేఖర్, శ్రీనాథ్, ఏఎన్ఎం బేబీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఐటీయూ సార్వత్రిక సమ్మె




ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు లోని కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. సమ్మె సందర్భంగా ప్రభుత్వ బ్యాంకులు, కార్యాలయాలు మూయించటం జరిగింది. అనంతరం స్థానిక తహసిల్దార్ ఆఫీస్ వద్ద శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి సిఐటియు మండల సహాయ కార్యదర్శి వాకా లతారెడ్డి అధ్యక్షత వహించిందన్నారు.

# శ్రీశైలం వెళ్లే శివస్వాములకు భక్తులకు ఉచిత వైద్యశిబిరం



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం. గణపతి చెక్ పోస్ట్ బోడె నాయక్ తాండ మూడు చోట్ల ఉచిత వైద్య శిబిరా లను గురువారము చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం.యాగ్నిక్ ప్రారంభిం చారు. డాక్టర్ యగ్నిక్ మాట్లాడుతూ మహాశివరాత్రి కి శ్రీశైలం వెళ్లే శివ స్వాములకు భక్తులకు రాయల సీమ. కర్ణాటక, వివిధరాష్ట్రాల నుండి కాలినడకన, వచ్చే భక్తులకు వాహనాలలోవెళ్లే శివ స్వాములకు, భక్తులకు ఉచితముగా మూడు వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. సిబ్బంది నియమించి మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ అండ్ వనిత క్లబ్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపులకు మందులను సప్లై చేస్తామన్నారు. డాక్టర్లు శివ స్వాములకు భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. భక్తులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం బ్రెడ్ బ్యాంక్ అధికారి. చలపతిరావు. చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ. పటాన్ హబీబ్ ఖాన్ పిహెచ్ఎన్ పి.సూర్య కుమారి, ఎంఎల్ హెచ్‌పిడి పుష్పలత తదిజె. వెంకటేశ్వర్ రెడ్డి. వాసవి క్లబ్ ప్రెసిడెంట్ దేసు. మణికంఠ. సెక్రెటరీ సంక. దినేష్. ట్రెజరర్. రావి కింది.ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు వెచ్చ. ప్రసాద్, ఏఎన్ఎం,జి.ఆనంద కుమారి ఏఎన్ఎం, పి.స్వర్ణలత ఏఎన్ఎం.కే.సుకన్య ఆశ, రూతమ్మ ఆశ, వై.రాణమ్మ ఆశ, అన్నమ్మ ఆశ. సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్లు రద్దు చేయాలి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారావు డిమాండ్**




సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెలో భాగంగా సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్లో జరిగిన సభకు సిఐటియు మండల కన్వీనర్ షేక్ మస్తాన్ అధ్యక్షత వహించిన సభలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని మతోన్మాద బిజెపి ప్రభుత్వం బడా సంపన్నులు, గుప్త సంస్థల ప్రయోజనాల కోసం దేశంలోని కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతులు, చిరువ్యాపారుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నా రని విమర్శించారు. కార్మిక వర్గం సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న 29 కార్మికచట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లు తీసుకొచ్చి కార్మికులను బానిసలుగా మారుస్తున్నారని అన్నారు. 8గంటల పని దినం 12గంటలకు పెరుగుతుందని, సమ్మె హక్కు కోల్పోతారని ,వేతనాలు అడిగే హక్కు, యూనియన్లు పెట్టుకునే హక్కు పోతుందని అన్నారు. మహిళలు పగటి పూటే అభద్రతతో పని చేస్తుంటే రాత్రి కూడా పనిచేయాలని చెప్పడం మహిళల భద్రతను గాలికి వదిలేయడమే అన్నారు. ప్రజల కష్టార్జితంతో స్థాపించుకున్న విశాఖ ఉక్కు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం వెంటనే ఆపాలన్నారు. ముందుగా గ్రామంలో ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మద్దిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ఎన్.ధనలక్ష్మి నాయకులు గోవిందమ్మ, లక్ష్మి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సుభాషిని, కృష్ణ వేణి నెరుసుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# స్కీం వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కేంద్రం లోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడలు అమలులోకి తెస్తూ 2025 నవంబర్ 21న గజిట్ విడుదల చేయటం జరిగింది. దీనితో శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అశేష ప్రాణ త్యాగాలతో సాధించుకొని కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలన్నీ కట్టు బానిసలుగా మారాయని మరొకవైపు రైతం గము వ్యవసాయ కార్మిక ప్రజల ప్రయోజనాలను పణంగా పెడుతూ 2025 విత్తన చట్టం విద్యుత్తు సవరణ బిల్లు చట్టాలను తీసుకొచ్చిందని మోడీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరిస్తూ దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపు నిచ్చిన సందర్భంగా గురువారం మండల కేంద్రం లో సమ్మెచేయటం జరిగింది. ఈ సమ్మెను ఉద్దేశించి జిల్లా సిఐటియు నాయకులు ఎస్‌డి హనీఫ్ మాట్లాడుతూ స్కీం వర్కర్లకి 2019 నుంచి జీతాలు పెరగలేదని, ఎన్నో సంవత్సరాల నుంచి కార్మికులు కనీస వేతనాలు లేక చాలీచాలని బతుకులతో ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో కాలీలను భర్తీ చేయాలని, విద్యుత్తు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్స్ పై బస్టాండ్ సెంటర్ నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ షేక్ నాగోల్ మేరకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలసిఐటియు కన్వీనర్ లక్ష్మీదేవి కత్తిఏబు, అంగన్వాడీ వర్కర్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు ఎక్కంటి రాధమ్మ, అంగనవాడి యూనియన్ నాయకులు సుధారాణి, సీతారాములు ,రాధా, ఆశా వర్కర్ చెన్నమ్మ, ఈవో ఏ నాయకులు రాణి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఇతర స్కీం వర్కర్లు పాల్గొన్నారు.

## రెడ్డి సంక్షేమ సేవా సంఘం శివ స్వాములకు అల్పాహారం, మజ్జిగ ఏర్పాటు

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం రెడ్డి సంక్షేమ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో ఎప్పటిలాగే 6వ సంవత్సరం పాదయాత్రగా శ్రీశైలానికి వెళ్లే శివస్వాములు, శివభక్తులు ఎంతటి భక్తి, శ్రద్ధతో ఈ యాత్ర చేస్తున్నారన్నారు. వారి ఆధ్యాత్మిక ప్రయాణంలో చిన్న సహాయం చేయడం కూడా మహా పుణ్య కార్యం. అందుకే రెడ్డి సంఘం తరపున గురువారం నడిచిపోయే శివస్వాములకు అల్పాహారం, తాగునీరు, పండ్లు ఏర్పాటు చేయడం మా అదృష్టంగా భావిస్తున్నాం. ఇది సేవ మాత్రమే కాదు, శివుని పాదసేవ అని మేము నమ్ముతున్నామన్నారు. భక్తుల యాత్ర సాఫల్యంగా పూర్తి కావాలని, పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజక వర్గ కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, వెన్నా వెంకట రెడ్డి, తిరుమల రెడ్డి రామిరెడ్డి, కుందూరు రమణారెడ్డి, చిట్టిరెడ్డి నరసింహ రెడ్డి,గుంటక భాస్కర్ రెడ్డి, బట్టగిరి లక్ష్మీరెడ్డి, డి.వి.ఆర్, కుందూరు సుబ్బారెడ్డి, బట్టగిరి రంగారెడ్డి, సూర రమణారెడ్డి, రేలా మంగారెడ్డి పాల్గొన్నారు.




## ఉద్యోగుల హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలి : మురళీ కృష్ణ యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఉద్యోగులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తించాలని సీపీడీసీఎల్ టెక్నికల్ డైరక్టర్ ఏ.మురళీకృష్ణ యాదవ్ అన్నారు. 1104 ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఒంగోలులోని 1104 యూనియన్ ప్రాంతీయ శాఖ కార్యాలయంలో యూనియన్ పతాకాన్ని ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మురళీకృష్ణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో విద్యుత్ ఉద్యోగులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మురళీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ సంస్థకు కార్మికులే కీలకమని వారి సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. సంస్థకు పెద్ద సంఖ్యలో సిబ్బంది,వనరులు ఉన్నా ఇంకా కొన్ని అంశాల్లో వెనుకబడి ఉన్నామని దీనిని అధిగమించడానికి సిబ్బంది అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీడీసీఎల్ ప్రకాశం సర్కిల్ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఒంగోలు డివిజన్ డీఈ హరిబాబు, డిస్కమ్ సెక్రటరీ ఎన్.శర్మ, రీజనల్ సెక్రటరీ ఆర్.సంజీవరావు లు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బి.సురేష్, యు.రవిశంకర్, ఏ.వి.ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేణుకమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం





పంగులూరు, మేజర్‌న్యూస్: రాయిని వారి వంశదేవర శ్రీ రేణుకమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు రాయిని వంసస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం పంగులూరులోని రాయిని వారి వంశదేవర శ్రీ రేణుకమ్మ తల్లి ఆలయం ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించి సంవత్సరం అయిన సందర్భంగా రాయిని వంశస్థులు వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రేణుకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పలుద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పలు ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. వందలాదిమంది భక్తులు రేణుకమ్మను దర్శించి పొంగళ్ళు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. వార్షికోత్సవ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ అలంకరణలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పలు దూర ప్రాంతాల నుంచి కూడా రాయని వంశస్థులు ఈ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణం, అమ్మవారి పాటలతో భజనలు చేశారు.. భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయిని వంశస్థులు, రాయిని వారి ఆడపడుచులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సమ్మె సంపూర్ణం

**సూర్యప్రతినిధి, మార్కాపురం**



అనేక పోరాటాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులకు తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, విజీ రామ్ జి పథకానికి తిరిగి మహాత్మా గాంధీ ఉపాధి పథకంగా మార్చాలని కోరుతూ ఏఐటియుసి, సిఐటీయూ తదితర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు గురువారం జిల్లాలో సార్వత్రిక సమ్మె సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో కార్మికులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. దీంతో పట్టణమంతా ఎర్ర జెండాలతో రెపరెపలాడింది. పూల సుబ్బయ్య శాంతి భవన్ నుండి ప్రారంభమైన ఈ ప్రదర్శన కోర్ట్ సెంటర్, కంభం బస్టాండ్, పాత బస్టాండ్, నాయుడు బజార్, అమ్మవారి ఆలయం బజార్ మీదుగా తిరిగి కంభం బస్టాండ్‌కు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు పెద్ద ఎత్తున మానవ హారంగా ఏర్పడి ఆందోళన నిర్వహించారు. దీంతో మూడు వైపుల ట్రాఫిక్ స్తంభించి పోయింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి నాయకులు అందే నాసరయ్య, సిఐటియు నాయకులు డి. సోమయ్య లు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరంతరం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా అనేక పోరాటాల పలితంగా కార్మిక కార్మిక వర్గం ఎంతో కష్టపడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా విభజించడం దుర్మార్గమైన చర్యని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కె కాసిం, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ సెక్రెటరీ డి. కేశవరావు, సిపిఐ నాయకులు గుండాల కాశయ్య ,చిత్తారి పెద్దన్న, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి .హరిబాబు, సిపిఎం పార్టీ నాయకులు మీగడ వెంకటేశ్వర రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ .వీరారెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎమ్.కృష్ణారావు, సలీం, అంగన్వాడీ వర్కర్స్ అసోసియేషన్,పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికులకు రక్షణగా ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడలు అమలులోకి తెస్తూ 2025 నవంబర్ 21న గజిట్ విడుదల చేయటం జరిగింది. దీనితో శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అశేష ప్రాణ త్యాగాలతో సాధించుకొని కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలన్నీ కట్టు బానిసలుగా మారాయని మరొకవైపు రైతంగము వ్యవసాయ కార్మిక ప్రజల ప్రయోజనాలను పణంగా పెడుతూ 2025 విత్తన చట్టం విద్యుత్తు సవరణ బిల్లు చట్టాలను తీసుకొచ్చిందని మోడీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలపై సమర శంఖం పూరిస్తూ దేశవ్యాప్త సమ్మెకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు పిలుపునిచ్చిన సందర్భంగా గురువారం మండల కేంద్రంలో సమ్మె చేయటం జరిగినది. ఈ సమ్మెను ఉద్దేశించి జిల్లా సిఐటియు కార్యదర్శి రాయల మాలకొండయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచించి బడ్జెట్లో నిధులు పెంచి జీతాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, స్కీం వర్కర్లందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా నిర్వహించారు. ఈ ర్యాలీలో అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు రెడ్డమ్మ తిరుపతమ్మ, తాతపూడి ప్రమీల, ఎం పార్వతి ప్రమీల, ఈవో ఏ అధ్యక్ష కార్యదర్శులుఅలేఖ్య (రమణ ),కాకర్ల నాగేశ్వరి, ఆశ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మల్లెల రాణి, కుక్కింగ్ మండల యూనియన్ అధ్యక్ష లు గుంటగాని నాగమ్మ, పాఠశాల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు విశ్రాంత మ్మ, వరలక్ష్మి, జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కండే బాలకృష్ణ ,మండల సిఐటియు నాయకులు తగరం దేవరాజు, గ్రీన్ అంబాసిడర్ కార్మిక నాయకులు బొప్పరాజు కొండయ్య, తాతపూడి బాబు, రైతు సంఘం నాయకులు బాలు నరసింహారెడ్డి, వివిధ స్కీం వర్కర్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను రద్దు చేయాలి



టంగుటూరు, మేజర్‌న్యూస్: అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాలను తూట్లు పొడుస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని సీఐ టూ యూ జిల్లా ఉపాధ్యక్షులు రాము పేర్కొన్నారు. టంగుటూరు ట్రంకు రోడ్డు నాలుగు కూడలి వద్ద గురువారం వామపక్షాలు, సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను తూట్లు పొడిచి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం దుర్మార్గం అన్నారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దుచేసి పాత చట్టాలను కొనసాగించాలని తెలిపారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం కూడా వెనక్కు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పేరయ్య, టి.వెంకట్రావు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కోటేశ్వరమ్మ, అంగన్వాడి నాయకురాలు కృష్ణవేణి, శ్రీదేవి, పలువురు ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలతో కేక్ కటింగ్

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రామన్నపేట గ్రామపంచాయతీ పరిధిలోని రావూరిపేట గ్రామంలో, ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య సారథ్యంలో మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.1200 కోట్లు విడుదలకు కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసిన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయాన్ని వారు అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు శంకర్ రావు, శ్రీరాములు, గొల్లప్రోలు కృష్ణ, ఆర్కే యాదవ్, రామన్నపేట నాయకులు మరియు వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఉల్లాస్ - అక్షరాంధ్ర పోస్టర్‌ను ఆవిష్కరించిన జెసి

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉల్లాస్ – అక్షరాంధ్ర పోస్టర్ ను జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. మెప్మా, డ్వామా సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వయోజన విద్య అధికారులకు సూచించారు. మార్కాపురం జిల్లాలో 66,972 మంది నిరక్ష్య రాస్యులను గుర్తించినట్లు మార్కాపురం జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి వి. ప్రభాకర్, సూపర్వైజర్ చెన్నయ్య లు జెసికి వివరించారు. వీరికి పదిమందికి ఒకరు చొప్పున వాలంటీర్లను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పల్లె కోనలో భూ వివాదం

◆ **తల్లికుమారునికి గాయాలు**

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పంట పొలాల వద్ద జరిగిన వివాదంలో ఘర్షణ కారణంగా తల్లి,కుమారుడు ఇరువురు తీవ్ర గాయాల పాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. భట్టిప్రోలు ఎస్ ఐ ఎం శివయ్య తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పల్లెకోన గ్రామానికి చెందిన ఇరువురు కుటుంబాల మధ్య పొలం విషయంలో వివాదం ఏర్పడింది. ఈ నేపథ్యంలో పొలం వద్ద జరిగిన ఘర్షణలో ఉప్పాల వీర రాఘవులు,అదే గ్రామానికి చెందిన పడమట వెంకటేష్ అతని తల్లి గంగాభవాని ల పై దాడి చేయడంతో తల్లి,కుమారులిరువురు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ మేరకు క్షతగాత్రులను రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు, బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేర కేసు నమోదు చేసి,దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## నేడు పాకలకు వైఎస్ షర్మిలరెడ్డి

### 'రచ్చబండ'ను విజయవంతం చేయాలి

### కాంగ్రెస్ కొండేపి ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ పిలుపు

ఒంగోలు, మేజర్‌న్యూస్ :నేడు వైఎస్ షర్మిల రెడ్డి పాకల రచ్చబండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కొండేపి ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ పిలుపునిచ్చారు. డిసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం వైఎస్ షర్మిలరెడ్డి కార్యక్రమ వివరాలను తెలియజేశారు. నేడు ఉదయం 11 గంటలకు పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జాతీయ హామీ ఉపాధి పరిరక్షణ యాత్ర నెల్లూరు నుండి సింగరాయకొండలో చేరుతుందని సింగరాయకొండ ముఖద్వారం దగ్గర సాగర్ గ్రంధి ఆక్వా దగ్గర కాంగ్రెస్ శ్రేణులు యాత్రను ఆహ్వానించి సింగరాయకొండ లక్ష్మీనరసింహస్వామి గుడి ముఖ ద్వారం మీదుగా రైల్వే ఓవర్ బ్రిడ్జి మీదగా దేవుడు బాట నుండి గొల్లపాలెం మీదుగా పాకల వెళతారని అక్కడ బిఆర్ అంబేద్కర్ నగర్ నందు రచ్చబండ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వామపక్ష నాయకులు ఉపాధి హామీ కూలీలు జాతీయ కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ నాయకులు వివిధ విభాగాల్లో నాయకులు హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ రైలు విరివిగా పాల్గొని రచ్చబండ కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏదా సుధాకర్ రెడ్డి, తాడికొండ వెంకటేశ్వరరావు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాణి, మేకల సతీష్, జిల్లా బీసీ సెల్ చైర్మన్ ఉంగరాల శ్రీనివాసరావు, ఒంగోలు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గిడియన్, యువజన కాంగ్రెస్ నాయకులు రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ




లింగసముద్రం (మేజర్ న్యూస్):కేంద్ర ప్రభుత్వం విధించిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, లింగసముద్రంలో సిఐటి యు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా సమ్మె జరిగింది. ఈ సమ్మెలో భాగంగా లింగసముద్రం మండలంలోని, అంగన్వాడీలు, పెద్ద పవని సెక్టార్, 20 సెంటర్లలో సమ్మె జరిగింది. లింగసముద్రం సెక్టార్లో 25 సెంటర్లను పూర్తిగా మూసివేసి సంపూర్ణంగా సమ్మెకు సహకరించారు. లింగసముద్రం ఆశా లు, తన డ్యూటీలకు వెళ్లకుండా సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు ,ఆధ్వర్యంలో తిరుమల శెట్టి కోటయ్య సమాధి దగ్గర నుండి, తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కాలరాశి నాలుగు లేబర్ కోట్లు విధించడం వల్ల కార్మికులు ఇబ్బందులు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి 29 చట్టాలను తిరిగి పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. కనీస వేతనం ఇవ్వకుండా అంగన్వాడీలను ఆశలను ఇబ్బంది పెడుతుందని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతాంగానికి గిట్టుబాటు ధర లేని కారణంగా వ్యవసాయం దెబ్బతినిపోయి రైతుల ఆత్మహత్య చేసుకుంటున్నారని ఈ ప్రభుత్వం, రైతులను చిన్నచూపు చూస్తూ, ఆపరేట్లకు అదానీకి అంబానీకి పెద్దపేట వేసిందని ఇప్పుడు పాలన చేస్తుంది మోడీ కాదని అదా నీ అంబానీ అని ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం సుభాను, సిఐటియు లింగసముద్రం మండల కన్వీనర్, మార్తమ్మ, ఎస్ కే అలీషా,అంగనవాడి సెక్టార్ లీడర్స్,శైలజ, రమణ, సిహెచ్ రమాదేవి, ప్రభావతి, శ్రీదేవి, పార్వతి, ఓబులమ్మ పద్మ కుమారి, విజయలక్ష్మి, మౌనిక,రేవతి,సుజాత, ఎస్ కే ఫరీమా, కృష్ణకుమారి, సరోజ, సుగుణ, ఆయాలు, కుమారి, మధులత, శ్రావణి, ప్రసన్న, శ్రీలేఖ, అనూష, ఆఫీజా, ఆశా వర్కర్లు, కాటా రవణమ్మ, ఎం లక్ష్మీదేవి, అనూష, వసంత,అడపా గీత,దార్ల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి ఉత్సవాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్



సూర్యప్రతినిధి, బాపట్ల: ఈ నెల 15వ తేదీన నిర్వహించనున్న మహాశివరాత్రి తిరునాళ్లను పురస్కరించుకొని, బాపట్ల జిల్లా చిన్నగంజాం మండలం సోపిరాల లోని రామ కోటేశ్వరస్వామి దేవాలయం, కొత్తపాలెం గ్రామ పంచాయతీలోని బాల కోటేశ్వరస్వామి దేవాలయాలను గురు వారం జిల్లా ఎస్పీ సందర్శించారు. రెండు ఆలయ కమిటీల సభ్యులు జిల్లా ఎస్పీకి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల పరిసర ప్రాంతాలను, క్యూలైన్ల ఏర్పాటును, సాంస్కృతిక కళా ప్రదర్శనలు జరిగే ప్రదేశాలను, విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసే స్థలాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అనంతరం రెండు ఆలయ కమిటీల ప్రతినిధులతో, సంబంధిత శాఖల అధికారులతో స్థానిక శ్రీవెంకటేశ్వర కల్యాణ మండపంలో ఎస్పీ సమన్వయ సమావేశం నిర్వహించి, మహాశివరాత్రి తిరునాళ్లు విజయవంతంగా జరిగేలా అధికారులకు తగిన సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రసిద్ధి గాంచిన ఈ దేవాలయాలకు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు పోలీస్ శాఖతో పాటు రెవెన్యూ, దేవాదాయ, ఆర్టీసీ, వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, జి.ఆర్.పి, ఆర్.పి.ఎఫ్ , ఆలయ కమిటీలతో సమన్వయ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో చీరాల ఆర్.డి.ఓ చంద్రశేఖర నాయుడు, డి.ఎస్.పి మోయిన్, ఎస్.బి ఇన్స్‌పెక్టర్ నారాయణ, ఇంకొల్లు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రమణయ్య, ఆలయ ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఆలయ కార్యవర్గ చైర్మన్లు, సభ్యులు పాల్గొన్నారు.

## రహదారులపై నీరు చల్లకపోతే చర్యలు : తహసీల్దార్



బల్లికురవ మేజర్‌న్యూస్: మండలం లోని బల్లికురవ నాలుగు రోడ్ల కూడలి,వేమవరం నాలుగు రోడ్ల కూడలి, కొనేదేన, గ్రామాల పరిధిలో రహదారులపై ప్రతిరోజు నీరు చల్లాల్సిందేనని తహసీల్దార్ రవి నాయక్ గ్రానైట్ ఫ్యాక్టరీల నిర్వహకులకు సూచించారు. ఎండల తీవ్రత అధికంగా ఉందని, గ్రానైట్ కర్మాగారాల నుండి వ్యర్థాలను తరలిస్తున్న క్రమంలో రహదారులన్నీ దుమ్ము,ధూళితో నిండిపోయాయన్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులు రహదారులపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. వేసవి ఆరంభం నుండి ముగింపు వరకు రహదారులపై నీటిని చల్లే బాధ్యతను కర్మాగారాల యాజమాన్యాల తీసుకోవాల్సిందేనన్నారు.అదేవిధంగా మల్లాయ పాలెం రహదారి,కొండాయపాలెం రహదారులలో గ్రానైట్ క్వారీల యాజమాన్యాలు నిత్యం నీటిని చల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం కొనసాగిస్తాం

### సిఐటియు జిల్లా కార్యదర్శి టి.ఆవులయ్య



గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక ఎమ్మార్వో కార్యాలయం నుండి పట్టణంలోని పురవీధుల గుండా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేయడం జరిగింది. ర్యాలీలో కార్మిక సంఘాల నాయకులు రిటైర్డ్ ఉద్యోగుల నాయకులు, టీచర్స్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి వ్యతిరేకం గా తీసుకొచ్చి నాలుగు లేబర్ కోడ్స్ లను రద్దు చేసేంతవరకు కార్మిక సంఘాలు ఐక్యంగా పోరాటం చేస్తాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌లను రద్దు చేయాలని కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్, ఏపీటీఎఫ్ టీచర్ సంఘాల నాయకులు ఎం సత్యనారాయణరెడ్డి, శ్రీనివా సులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు ఉద్యోగులకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకుంటున్నా యని ఈ నిర్ణయాలను రిటైర్డ్ ఎంప్లాయిస్ ఉద్యోగులు, టీచర్స్ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి.నరసింహులు, డి.శ్రీనివాసులు, వివిధ సంఘాల నాయకులు డి.రూతమ్మ, డి.స్వర్ణ, జి.ఆనంద్ రావు, నాగలక్ష్మి, జి.విశ్రాంతమ్మ, ఏ.మునెమ్మ, సాయి లక్ష్మి, నూర్జహాన్, మురళి, ఎం.సరోజ, ఏ.వెంకటేశ్వర్లు, ఎం.పిచ్చిరెడ్డి, ఏ.కుమారి, ఎస్.కె మౌలాబి పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన టిడిపినేత బడేనాయబ్ రసూల్



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కోవిలంపాడు గ్రామానికి చెందిన షేక్ పాచ్ఛా మియా గౌసియా దంపతుల కుమారుడు షేక్ షమీర్ వివాహం సందర్భంగా గురువారం పామూరు అనిల్ గారెన్స్ నందు జరిగిన నిశ్చితార్థ వేడుకలో మండల టిడిపి నాయకులు, కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్ పాల్గొని షేక్ షమీర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ముందస్తు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ బడేనాయబ్ రసూల్, షేక్ బుజ్జి బ్రదర్స్, స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు.

## శివస్వాములకు భక్తులకు అన్నదానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామ రెడ్ల పెద్దలు గ్రామస్తులు గ్రామం మొత్తం కలిసి బోడె నాయక్ తాండ సబ్ స్టేషన్ వద్ద శ్రీశైలం బ్రహ్మోత్సవాలకు వచ్చు భక్తులకు శివ స్వాములకు అన్నదానం ఏర్పాట్లు ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనము. రాత్రి అల్పాహారం( భోజనం)ఏర్పాట్లు చేస్తు న్నారు. మూడు రోజులపాటు అన్నదానం నిర్వహిస్తున్నారు. భక్తుల.శివ భక్తుల సేవకు పెద్ద బొమ్మలాపురం గ్రామస్తులు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది శ్రీశైలం వెళ్లే శివ భక్తులకు కాలినడకన వచ్చే భక్తులకు అన్నదానంచేస్తూ సేవా భావాన్ని చాటుకుంటున్నారు. ఎర్రటి ఎండల్లో కాలినడక ప్రయా ణంతో అడుగడుగున శివ నామాన్ని స్మరించుకుంటూ వస్తున్న భక్తులకు శివ స్వాములకు గ్రామస్తులు చేస్తున్న ఉచిత భోజన సదుపాయాన్ని భక్తులు శివ స్వాములు అభినందించారు.

## మహాశివరాత్రి విజయవంతం చేయాలి

### డిఎల్ డిఓ శ్రీనివాసరెడ్డి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం నందు మహాశివరాత్రి సందర్భంగా జరుగు ఉత్సవాలను అధికారులు, సచివాలయంల సిబ్బంది సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్నిఏర్పాట్లు కల్పించి విజయవంతంగా నిర్వహించాలని డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల స్పెషలాఫీసర్ కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో అధికారుల, సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ సమావేశం జరిగినది. ఈ సందర్భంగా డిఎల్ డిఓ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి సలహాలు సూచనల మేరకు అధికారులు సచివాలయ సిబ్బంది సమిష్టికృషితో మహాశివరాత్రి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఓ కె.శ్రీనివాసరెడ్డి, దేవస్థానం ఈఓ శ్రీగిరిరాజ నరసింహబాబు,ధర్మకర్త కె.చినఆదినారాయణ, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రముఖ నాయకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## అక్షర కేంద్రాన్ని పరిశీలించిన డిడిఓ రాంబాబు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అక్షర ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ఉలవపాడు పంచాయతీ హైస్కూల్ సంఘంలో అక్షర ఆంధ్ర కేంద్రాన్ని కందుకూరు డివిజనల్ అభివృద్ధి అధికారి రాంబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు చదువు ఆవశ్యకత గురించి వివరించారు. వారి వెంట డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.